


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 273, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 11-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## మరింత బలహీనపడిన మిల్టన్ తుఫాను



ఫ్లోరిడాను మిల్టన్ తుఫాను వణికిస్తోంది. దీని తీవ్రతను బట్టి కేటగిరి 1గా వర్గీకరించినట్లు అమెరికా నేషనల్ హరికేన్ సెంటర్ (ఎన్‌హెచ్‌సి) తెలిపింది.

ఫ్లోరిడా : ఫ్లోరిడాను మిల్టన్ తుఫాను వణికిస్తోంది. దీని తీవ్రతను బట్టి కేటగిరి 1గా వర్గీకరించినట్లు అమెరికా నేషనల్ హరికేన్ సెంటర్ (ఎన్‌హెచ్‌సి) తెలిపింది. మిగతా 2లో

## దేశం అరుదైన రత్నాన్ని కోల్పోయింది



**రతన్ టాటా లేరన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే.**

రతన్ టాటా లేరన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే. టాటా చేస్తున్న పనుల ద్వారా మిగతా 2లో

## ఎన్సీ శాసనసభాపక్షనేతగా ఒమర్ అబ్దుల్లా

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ?- కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించింది.




శ్రీనగర్: జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ?-కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించింది.

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా ఫైర్



కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై ఏపీ పీసీపీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్ అయ్యారు.

కాంగ్రెస్ ను విద్వేషాల ఫ్యాక్టరీ అని మోడీ అనడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు.

కాంగ్రెస్ పై మోడీ విమర్శల తీరు పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపించిన తీరుగా ఉందని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై ఏపీ పీసీపీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ను విద్వేషాల ఫ్యాక్టరీ అని మోడీ అనడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పై మోడీ విమర్శల తీరు మిగతా 2లో

## టాటా అంటే భారతదేశపు ఉనికి

ప్రముఖ పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా (86) అనారోగ్యంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే.

ఆయన మరణం పట్ల సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రతన్ టాటా మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

టాటా అంటే..భారతదేశపు ఉనికి అని చెప్పేలా ఆయన సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి విస్తరింపజేశారని కొనియాడారు.



ప్రముఖ పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా (86) అనారోగ్యంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణం పట్ల సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రతన్ టాటా మృతిపట్ల సంతాపం ప్రకటించారు. టాటా అంటే..భారతదేశపు ఉనికి అని చెప్పేలా ఆయన సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి విస్తరింపజేశారని కొనియాడారు."ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ ఛైర్మన్, పద్మ విభూషణ్ శ్రీ రతన్ నోవల్ టాటా గారి మరణం భారతదేశానికి తీరని లోటు.. భారత పారిశ్రామిక రంగానికి కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా గారు ఆదర్శంగా నిలిచారు. ఆయన నేతృత్వంలో మిగతా 2లో

## మహా దార్శనికుడు రతన్ టాటా



- రతన్ టాటా మరణం పట్ల మంత్రి నారా లోకేశ్ సంతాపం
- ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయన్న మంత్రి
- ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్న లోకేశ్

వ్యాపార దిగ్గజం రతన్ టాటా మరణం పట్ల మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన మహోన్నత వ్యక్తి అని ప్రశంసించారు. మిగతా 2లో

## ఎక్కడా లేని అరుదైన వారసత్వం మన బతుకమ్మ

తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు.

సద్దుల బతుకమ్మ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే.



హైదరాబాద్, : తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈరోజుతో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలిరోజు ఎంగిపూల బతుకమ్మను పురస్కరించుకుని తెలంగాణ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్.. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మిగతా 2లో

## కాంగ్రెస్‌ది విద్వేష రాజకీయం



కాంగ్రెస్ విద్వేష రాజకీయం చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు.

కులాల పేరిట హిందువులను విభజించాలని చూస్తోందని, ఇందుకోసం విషం చిమ్ముతోందన్నారు.

నాగపూర్, : కాంగ్రెస్ విద్వేష రాజకీయం చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కులాల పేరిట హిందువులను విభజించాలని చూస్తోందని, మిగతా 2లో

## 'మూసీ' ప్రజల జీవనప్రమాణాలు పెంచుతాం

- మూసీ రివర్ ఫ్రంట్ - పునరావాసంపై అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష
- మురుగునీటితో నిండిన మూసీని బాగు చేస్తున్నట్టే.. పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితాలను బాగు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.
- దోమలు, ఈగలు, దుర్గంధంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజలను గత ప్రభుత్వం మాదిరి గాలికి వదిలేయబోమని, వారి జీవన ప్రమాణాలు మారుస్తామన్నారు.



అక్కడ నివసించే ప్రజల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బస్తీల్లో ఉండే పెద్ద మనుషులు, రాజకీయపక్షాల నాయకులు, సామాజిక నాయకుల సలహాలు, సూచనలు కూడా వింటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

హైదరాబాద్: మురుగునీటితో నిండిన మూసీని బాగు చేస్తున్నట్టే.. పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితాలను బాగు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దోమలు, ఈగలు, దుర్గంధంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజలను గత ప్రభుత్వం మాదిరి గాలికి వదిలేయబోమని, వారి జీవన ప్రమాణాలు మారుస్తామన్నారు. అక్కడ నివసించే ప్రజల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బస్తీల్లో ఉండే పెద్ద మిగతా 2లో

## ఒవైసీ కాలేజీని హైడ్రా వందశాతం కూలుస్తుంది




- ఎంఐఎం తనపై దాడిచేసినా కాంగ్రెస్ స్పందించలేదని ఫిరోజ్‌ఖాన్ ఆవేదన
- ఎంఐఎం అక్రమాలు బయటపెట్టినందుకే తనపై దాడి జరుగుతోందని ఆరోపణ
- కేటీఆర్‌పై కొండా సురేఖ వ్యాఖ్యలు నిజమేనన్న నేత

ఒవైసీ కాలేజీని హైడ్రా వంద శాతం కూల్చివేస్తుందని కాంగ్రెస్ నేత మహమ్మద్ ఫిరోజ్‌ఖాన్ తేల్చి చెప్పారు. ఎంఐఎం అక్రమాలను బయటపెట్టినందుకే ఆ పార్టీ నేతలు తనపై దాడిచేస్తున్నారని, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరారు. ఎంఐఎం తనపై దాడిచేసినా కాంగ్రెస్ ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

## దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది

ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు.

ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు.

రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు

పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు.

**సీఎం రేవంత్‌ను కలిసిన బండారు విజయలక్ష్మి.. అలయ్ బలయ్‌కు ఆహ్వానం**




రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

హైదరాబాద్: ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన

## వచ్చే ఎన్నికల్లో జగన్‌కి ఆ 11 సీట్లు కూడా రావు



- రతన్ టాటా జీవితం అందరికీ ఆదర్శం
- టీడీపీ ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి, ఆయన పత్రికలు చేస్తున్న దుష్ప్రచారాన్ని చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేలా కనిపిస్తోందని, ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో దక్కే పరిస్థితి కనిపించడం లేదని ఏపీ మంత్రి నారాయణ ఎద్దేవా చేశారు
- ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

టీడీపీ ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి, ఆయన పత్రికలు చేస్తున్న దుష్ప్రచారాన్ని చూస్తుంటే మిగతా 2లో

# దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది



గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కాగా భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడంతో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడురోజులకే ఆయన కన్నుమూశారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా 1937 డిసెంబరు 28న ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోవడంతో, రతన్ టాటా తన నాయనమ్మ అయిన నవాజ్‌బాయ్ టాటా వద్ద పెరిగారు. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండే విద్యార్థిలాగా నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలోనే 1975లో అమెరికాలోని హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ పూర్తిచేశారు. 1991లో జేఆర్‌డీ టాటా అనంతరం టాటా సన్స్ చైర్మన్‌గా పగ్గాలు చేపట్టి.. 2012 డిసెంబరు 28వ తేదీన రిటైరయ్యేదాకా సంస్థను సమర్థంగా నడిపారు. ఆ తర్వాత మళ్లీ 2016 అక్టోబరు నుంచి 2017 ఫిబ్రవరి దాకా తాత్కాలిక చైర్మన్‌గా ఉన్నారు. 1991లో ఆయన పగ్గాలు చేపట్టే సమయానికి టాటా గ్రూప్‌లో ఉన్న కంపెనీల సంఖ్య దాదాపు 250 దాకా ఉండేది. కానీ, ఆయన వాటిని 98కి తగ్గించి సంస్థ సామర్థ్యాన్ని పెంచారు. టాటా గ్రూపు.. హై టెక్నాలజీ వ్యాపారాల్లో ప్రవేశించేందుకు బీజం వేశారు. టాటా గ్రూప్ ఆయన హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా గ్లోబల్ బెవరేజెస్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎసను.. దేశంలో వెయ్యికోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. వ్యాపారవేత్తగానే కాదు.. తన ఆదాయంలో 60 నుంచి 65 శాతం మేర వివిధ దాతృత్వ కార్యక్రమాలకు కోసం ఉదారంగా ఇచ్చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. భారత ప్రభుత్వం ఆయనను 2000 సంవత్సరంలో పద్మభూషణ్‌తో, 2008లో పద్మవిభూషణ్‌తో గౌరవించింది. మరెన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను, గౌరవ డాక్టరేట్లను రతన్ టాటా అందుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ నేత దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కలిశారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి రావాల్సిందిగా సీఎంను ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో అలయ్ బలయ్ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు బండారు విజయలక్ష్మి అందజేశారు. కా%ఇవ% హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఈనెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహణ జరగనుంది. దసరా పండుగ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా.. సమాజంలో ఆత్మీయత, అనుబంధాలకు ప్రతీకగా బండారు దత్తాత్రేయ, ఆయన కుటుంబసభ్యులు ప్రతి ఏటా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా పలువురు ప్రముఖులు, అధికారులను ఆహ్వానించి, అందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి అలయ్ బలయ్ జరుపుకుంటారు.

## మరింత బలహీనపడిన మిల్టన్ తుఫాను

మిల్టన్ తుఫాను ఫ్లోరిడా తూర్పు తీరాన్ని చేరుకోనుందని, దీంతో పశ్చిమ మధ్య ఫ్లోరిడాలో కొన్ని ప్రాంతాల్లో విపరీతంగా వరదలు సంభవించే అవకాశం ఉందని, ఈ తుఫాను ధాటికి సెంట్రల్ ఫ్లోరిడాలో భారీ వర్షాలు పడనున్నాయని నేషనల్ హరికేన్ సెంటర్ వాతావర ఏజెన్సీ ఎక్స్‌లో పోస్టు చేసింది. తుఫాను వల్ల వీచే బలమైన గాలుల వల్ల విద్యుత్ స్తంభాలు నేలకొరియాగాయని సెయింట్ పీటర్స్ బర్గ్ ఫైర్ రెస్క్యూ టీమ్ తెలిపింది. ఈ తుఫాను వల్ల ప్రాణ నష్టం కూడా సంభవించిందని, అయితే ఎంతమంది చనిపోయారో సమాచారం లేదని సెయింట్ లూసి కౌంటీ షెరీఫ్ కీత్ పియర్సన్ అనే వ్యక్తి స్థానిక మీడియాకు తెలిపారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో మెయిన్స్ పైప్ పగిలిపోవడంతో తాగునీరు నిలిచిపోయింది. దీంతో తాగడానికి నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఫ్లోరిడాలో కరెంట్ కట్ అవ్వడంతో దాదాపు 2.2 మిలియన్ల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## దేశం అరుదైన రత్నాన్ని కోల్పోయింది

అనేకమంది ప్రేరణ పొందారన్న ఆయన..రతన్ టాటాను అరుదైన రత్నంతో పోల్చారు. దేశం అరుదైన రత్నం వంటి వ్యక్తిని కోల్పోయిందని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆయనొక లెజెండ్ అని, మానసిక దృఢత్వంతో టాటా గ్రూప్ ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొనియాడారు. ప్రభుత్వ లాంఛనాలతో టాటా అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు.భారతదేశానికి గర్వకారణమైన టాటా.. తర్వాతి తరం పారిశ్రామికవేత్తలకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రతన్ టాటా తన నైపుణ్యంతో ఎన్నో అంతర్జాతీయ కంపెనీలను స్వాధీనం చేసుకుని తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని తెలిపారు. ఇన్ఫరేషన్ టెక్నాలజీ కొత్తరంగంలో బలమైన నాయకత్వాన్ని వహించారన్నారు. ముఖ్యంగా యువతను ప్రోత్సహించడంలో నిరంతరం కృషి చేసిన గొప్ప పారిశ్రామిక వేత్త అని కితాబిచ్చారు.రతన్ టాటా 1991లో టాటా గ్రూప్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి.. ఆయన హయాంలో టాటా సంస్థను విస్తరింపజేశారు. కార్ల తయారీ రంగంలో టెల్కోను తీసుకురావడం, సమాచార సాంకేతిక రంగంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ను స్థాపించారని తెలిపారు. ఆ తర్వాత టాటా కెమికల్స్, టాటా టీ, టాటా స్టీల్ వంటి కంపెనీలతో పారిశ్రామికరంగం తిరుగులేని పారిశ్రామిక వేత్తగా ఎదిగారని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో జగన్‌కి ఆ 11 సీట్లు కూడా రావు

వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేలా కనిపిస్తోందని, ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో దక్కే పరిస్థితి కనిపించడం లేదని ఏపీ మంత్రి నారాయణ ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వరదల్లో నష్టపోయిన వారికి పరిహారంగా రూ.601 కోట్లను ప్రభుత్వం అందించిందని, వరదల్లో ఏ విధంగా నష్టపోయినా.. అందరినీ తమ ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. అయితే తమ ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.601 కోట్లని అధికారికంగా చెబుతున్నా.. దీనిపై జగన్మోహన్ రెడ్డి తన పత్రికల్లో రూ.5,034 కోట్లు దుర్వినియోగం అయ్యాయని వార్తా కథనాలు రాయిస్తున్నాడని, ఇదెలా సాధ్యమో తమకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.అసలు వరదలు సంభవించినప్పుడు జగన్ ఎక్కడున్నాడో ముందు చెప్పాలని, ఏదో ఫోటోల కోసం ఒక్కసారి పర్యటించి వెళ్లిపోయాడని, కానీ తమ నాయకుడు చంద్రబాబు 10 రోజుల పాటు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. జగన్‌లా పరదాల మధ్య దాక్కోలేదని విమర్శలు గుప్పించారు.

## ఒవైసీ కాలేజీని హైడ్రా వందశాతం కూలుస్తుంది

త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి అన్ని విషయాలు వివరిస్తానని చెప్పారు. తమతో సన్నిహితంగా లేకుంటే మత ఘర్షణలు రేకెత్తుతాయనేలా ఎంఐఎం ప్రవర్తిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై కొండా సురేఖ నిజమే మాట్లాడారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో నిన్న కాంగ్రెస్, ఎంఐఎం నేతల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు కారణమైంది. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్, కాంగ్రెస్ నేత ఫిరోజ్‌ఖాన్ అనుచరుల మధ్య గొడవ జరిగింది. బ్యాంకు కాలనీలో జరుగుతున్న రహదారి పనులను పరిశీలించేందుకు ఫిరోజ్‌ఖాన్ వెళ్లడంతో ఇరు వర్గాల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఈ ఘటనలో కాంగ్రెస్, ఎంఐఎం కార్యకర్తలకు దెబ్బలు తగలడం మరింత ఉద్రిక్తతకు కారణమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ వర్సెస్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఘర్షణ వ్యవహారం నగర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఈ నేపథ్యంలో ఫిరోజ్ ఖాన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్‌ది విద్వేష రాజకీయం

ఇందుకోసం విషం చిమ్ముతోందన్నారు. ముస్లింలను కేవలం ఓటుబ్యాంకుగా పరిగణిస్తోందని విమర్శించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆ పార్టీ పన్నిన ఎత్తులన్నిటినీ ఆ రాష్ట్ర ప్రజలు చిత్తుచేశారని తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు కూడా ఆ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం ఆయన ఢిల్లీ నుంచి మహారాష్ట్రలో రూ.7,500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగపూర్‌లో హాజరైన ప్రజలు, ప్రముఖులనుద్దేశించి ప్రసంగించారు. ఓబీసీలు, దళితులు బీజేపీతోనే ఉన్నారని.. హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయానికి అద్దం పడుతోందని తెలిపారు. 'కాంగ్రెస్ తమ రిజర్వేషన్‌ను లాక్కుని తన ఓటుబ్యాంకుకు ఇస్తుందని దళితులు గ్రహించారు. 34 పంటలకు మద్దతు ధర ప్రకటించిన బీజేపీతో రైతులు సంతోషంగా ఉన్నారు” అన్నారు. “మనమంతా జాగరూకులమై ఉండాలి. మహారాష్ట్రలోని మహాయుతి (బీజేపీ, షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ) ప్రభుతానికి ఈ దఫా మరింత మెజారిటీ ఇవ్వాలి' అని ప్రజలను కోరారు. నవంబరులోపు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# ఎక్కడా లేని అరుదైన వారసత్వం మన బతుకమ్మ

ఎక్స్ వేదికగా విషెష్ తెలిపారు.

### కేటీఆర్ పోస్ట్...

తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

### తెలంగాణ ముస్తాబు...

మరోవైపు బతుకమ్మ సంబరాలకు తెలంగాణ రాష్ట్రం ముస్తాబైంది. పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకునేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇటు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ సంబరాల కోసం అంతా సిద్ధం చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు. ఈ క్రమంలో ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు జరిగాయి. ఈ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. సాయంత్రం ట్యాంక్ బండ్‌పై లేజర్, క్రాకర్స్ షోను నిర్వహించనున్నారు. దాదాపు10 వేల మంది మహిళలతో భారీ ర్యాలీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు బతుకమ్మలతో ర్యాలీ చేయనున్నారు మహిళలు. అయితే సీఎం సహా ప్రముఖులు బతుకమ్మ వేడుకలకు రానున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి అనేక కామెంట్స్ కూడా చేశారు. ఈ క్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కొండా సురేఖపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్‌లో పిటిషన్ వేశారు. తనపై చేసిన వ్యాఖ్యలు తన ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్‌పై ఈరోజు(గురువారం) విచారణ ప్రారంభమైంది.

### నాగార్జున పిటిషన్‌పై..

కాగా.. ఇప్పటికే మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంత్రిపై నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ పరువునష్టం పిటిషన్‌పై ఈరోజు విచారణ కొనసాగనుంది. ఈరోజు పిటిషన్‌లో రెండో సాక్షి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డు చేయనుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత తదుపరి కోర్టు విచారణ చేయనుంది. ఈనెల 8వ తేదీన పిటిషన్ దారుడు నాగార్జున, సాక్షిగా ఉన్న సుప్రియలు స్టేట్మెంట్‌ను న్యాయస్థానం రికార్డు చేసింది. వీరి స్టేట్మెంట్లు పూర్తయితే మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.అక్టోబర్ 8న నాగార్జున వేసిన పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ప్రొసిజర్ ప్రకారం పిటిషనర్ వాంగ్మూలాన్ని న్యాయస్థానం రికార్డు చేసింది. నాగార్జున స్టేట్‌మెంట్ తర్వాత సాక్షుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేసింది. కోర్టుకు నాగార్జునతో పాటు భార్య అమల, కుమారుడు నాగ చైతన్య, సుప్రియ, అట్ల వెంకటేశ్వర్లు, సుశాంత్ తల్లి, నాగార్జున సోదరి నాగసుశీల హాజరయ్యారు.



వాంగ్మూలంలో మంత్రిపై నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. “సినిమా రంగం ద్వారా మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా మా కుటుంబం పట్ల ఆధారాభిమానాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. సినిమా రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మా కుమారుడు విడాకులకు మాజీ మంత్రి కేటీఆర్ కారణం అని మంత్రి అసభ్యంగా మాట్లాడారు. అలా మాట్లాడం వల్ల మా పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటలు అన్ని అసత్య ఆరోపణలు. రాజకీయ దురుద్దేశంతో మంత్రి ఇలాంటి వాఖ్యలు చేశారు. ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్న తన కుటుంబం తీవ్ర మనో వేదనకు గురైంది. మంత్రి మాట్లాడిన మాటలు అన్ని టెలివిజన్ ఛానెల్స్‌లో ప్రసారం చేశాయి. అన్ని పేపర్స్ ప్రచురితం చేశాయి. దీని వల్ల మా కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. దేశ వ్యాప్తంగా మా కుటుంబంపై తీవ్ర ప్రభావం పడింది. ఇలా మంత్రి చేసిన వ్యాఖ్యల వల్ల మా కుటుంబానికి నష్టం జరిగింది. మా కుటుంబం మానసిక క్షోభకు గురైంది” అంటూ కోర్టుకు నాగార్జున స్టేట్‌మెంట్ ఇచ్చారు.

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా ఫైర్

పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపించిన తీరుగా ఉందని విమర్శించారు. ఈ దేశంలో విద్వేషాలను రెచ్చగొట్టి కుల,మతాల మధ్య చిచ్చు పెట్టి విభజన రాజకీయాలు చేసేది బీజేపీనే అని దుయ్యబట్టారు. కుట్ర రాజకీయాలకు కేరాఫ్ బీజేపీ అని, మత రాజకీయాలకు జన్మస్థలం ఆ పార్టీయేనన్నారు. మతాన్ని కవచంలా అడ్డుపెట్టుకుని దర్జాగా దేశాన్ని దోచుకుంటుందని, దోస్తులకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుంది.

## మహా దార్శనికుడు రతన్ టాటా

పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరని లోకేశ్ తెలిపారు. మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించిబా భారీ విరాళంతో స్పందించే గొప్ప హృదయం కలిగిన వ్యక్తి రతన్ టాటా అని మంత్రి పేర్కొన్నారు. నిజాయతీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటా గారికి మరణం లేదన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని చెప్పారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారని లోకేశ్ అన్నారు. రతన్ టాటా గారి నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, మంత్రి నారా లోకేశ్ ఆయనకు నివాళులు అర్పించారు.కాగా, మరికాసేపట్లో మంత్రి నారా లోకేశ్ ముంబై వెళ్లనున్నారు. అక్కడికి వెళ్లి రతన్ టాటా పార్థివ దేహానికి నివాళులర్పించనున్నారు.

## ఎన్సీ శాసనసభాపక్షనేతగా ఒమర్ అబ్దుల్లా

తాజాగా నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభాపక్షనేతగా ఎన్సీ నేత, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని గురువారం ఎన్సీ సీనియర్ నేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. ఎన్సీ శాసనసభాపక్షనేతగా ఎన్నికైన అనంతరం మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు.“ఈరోజు నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. అందులో నేను లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా ఎన్నుకోబడ్డాను. పార్టీ ఎమ్మెల్యేలందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

# 'మూసీ' ప్రజల జీవనప్రమాణాలు పెంచుతాం

మనుషులు, రాజకీయపక్షాల నాయకులు, సామాజిక నాయకుల సలహాలు, సూచనలు కూడా వింటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు మణిహారంగా మూసీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో మూసీ రివర్ ఫ్రంట్ రిహాబిలిటేషన్‌పై పురపాలక శాఖ ఉన్నతాధికారులు, హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలు, అభివృద్ధి విజన్‌ను మూసీ పరీవాహక ప్రాంతవాసులకు వివరించా లని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూసీలో నివాసముంటున్న వారికి పట్టాలు ఉన్నా.. లేకున్నా వారంతా తెలంగాణ బిడ్డలేనని వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మూసీకి దగ్గరున్న ప్రభుత్వ భూముల్లోనే వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి మూసీ నిర్వాసితుల పిల్లలకు మెరుగైన విద్య అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళాసభ్యులకు వడ్డీ లేని రుణాలు, వ్యాపారం చేసుకోవడానికి ఒక అధ్యయన బృందం ఏర్పాటు చేసి సహాయ, సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని వారికి చెప్పాలన్నారు. ప్రజలకు మేలు జరిగే సూచనలు ఇస్తే అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణభాస్కర్ ఉన్నారు.



### ఆదాయం పెంచే ప్రణాళికలతో రండి

### ఆదాయ శాఖల ఉన్నతాధికారుల సమీక్షలో భట్టి

ధరలు పెంచకుండా, రాష్ట్ర ఖజానా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేంచాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆదాయం పెంపునకు నిర్దిష్ట ప్రణాళికతో రావాలన్నారు. లొసుగులను అరికడుతూ ఆదాయం పెంచేందుకు వాణిజ్య పన్నుల కమిషనర్, జాయింట్ కమిషనర్ ఆయా విభాగాల అధిపతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మద్యం దుకాణాల్లో గరిష్ట ధర కంటే ఎక్కువ రేట్లతో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా, పనుల ఎగవేతను కట్టడి చేయడానికి వాణిజ్య పన్నులు, రవాణా అధికారులు సమావేశమై ఓ నివేదిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన రాజీవ్ స్వగృహ, గృహ నిర్మాణ శాఖ పరిధిలోని ఇళ్ల విక్రయాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరాలంటే ఏం చేయాలో సీనియర్ అధికారులు ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, వికాస్‌రాజ్, వాణిజ్య పన్నుల ముఖ్య కార్యదర్శి రిజ్వీ, గనుల శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# టాటా అంటే భారతదేశపు ఉనికి



ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగంలో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికి గా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. ఆయన. కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది, ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను.” అని పవన్ కల్యాణ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు సంతాపం తెలిపారు. పవన్ మాట్లాడుతూ.. ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్ రతన్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటని.. భారత పారిశ్రామిక రంగానికే కాదు.. ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగంలో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని కొనియాడారు. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారని, కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని, ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని, దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమని అన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరని, మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటాదని, నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకు మరణం లేదని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని అన్నారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారని.. రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు అర్పిస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు.మంత్రి సవిత మాట్లాడుతూ.. దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రతన్ టాటా వెన్నుముక అని కొనియాడారు. లాభాపేక్ష లేకుండా ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ విప్లవం సృష్టించిన పారిశ్రామిక వేత్త అని, దేశం కోసం... ప్రజల కోసం... పనిచేసిన పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అని.. సేవా కార్యక్రమాల్లోనూ రతన్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని మంత్రి సవిత వ్యాఖ్యానించారు.స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని.. రతన్ టాటా మృతి యావత్ దేశానికి తీరని లోటని అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, మానవతావాదని, పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. నేడు దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిందని.. ఎన్నో పరిశ్రమలు నెలకొని ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చారని ఈ సందర్భంగా రతన్ టాటా చేసిన సేవలను అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి, ఈ దేశానికి తీరని లోటని, ఆయన గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉందని, ఈ దేశం గొప్ప మానవతావాది కోల్పోయిందని అన్నారు. విలువలకు నిలువుటద్దం రతన్ టాటా అని ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నైజమని అన్నారు. పుట్టుకతో కోటీశ్వరుడైనా, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక దిగ్గజంగా ఎదిగినా, సామాన్య జీవనం సాగించిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు. ఆయనను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రతన్ టాటా మృతి పట్ల మంత్రి అనగాని సంతాపం వ్యక్తం చేశారు. దేశ నిర్మాణంలో రతన్ టాటాది కీలక పాత్రని, నిజమైన మానవతావాది రతన్ టాటా అని వ్యాఖ్యానించారు.

## నర్సిపూడిలో ఘనంగా 700 మంది

# విద్యార్థులుతో సరస్వతి దేవి పూజలు





**ఆలమూరు అక్టోబర్ 10 (అఖండభూమి):** ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలోని పడమర వీధి రామాలయం వద్ద వెలసిన శ్రీ దుర్గా దేవి అమ్మవారి దసరా ఉత్సవాల్లో భాగంగా రామాలయం దేవి కమిటీ వారి ఆధ్వర్యంలో బుధవారం ఏడవ రోజున రాత్రి 700 మంది విద్యార్థిని,విద్యార్థులతో సరస్వతి దేవి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి పాలు, పెరుగు, చందనం, తేనె వంటి 108 పదార్థాలతో వివిధ రకాల పుష్పాలతో విద్యార్థులతో పాటుగా తల్లితండ్రులు పాల్గొని సరస్వతి దేవి అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పడమర వీధి రామాలయ దేవి కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ప్యాడ్లు విద్యార్థులకు ఉచితంగా అందించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు సరస్వతి దేవి పూజ చేసుకొనుటకు అవకాశాన్ని కల్పించిన రామాలయం దేవి కమిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. పడమర వీధి రామాలయ%శీ% దేవి కమిటీ వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆ సరస్వతి దేవి ఆశీస్సులు కరుణ కటాక్షాలు వీరిపై ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

## ఈనెల 14నుండి20వరకు పల్లె పండుగ వారోత్సవాలు

### ఎంపీడీవో మేరీ రోజ్

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 10:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20 వరకు పల్లె పండగ పేరుతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మేరీ రోజు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గత ఆగస్టు 23న గ్రామసభలో చేసిన తీర్మాలను ఆధారంగా పల్లె పండుగ కార్యక్రమంలో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పనులునూ ఈ నెల 21 నుండి ప్రారంభించి జనవరి నాటికి పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలియజేశారు

## మృగాల మాయమాటలు నమ్మి

# విద్యార్థినులు మోసపోకండి కృష్ణ కుమారి



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 10. (అఖండ భూమి ):** బాలికపై అత్యాచార సంఘటన పై రాష్ట్ర హ్యూమన్ అసోసియేషన్ ఏంటీ క్రైమ్ మహిళా అధ్యక్షురాలు కమ్మిడి. కృష్ణకుమారి తీవ్రంగా స్పందించారు. ఇటీవల హుకుంపేట మండలంలో గిరిజన బాలికపై జరిగిన ఘటనపై పోలీస్ అధికారులు ఆ బాలుడుపై కఠిన చర్యలు గై కొనాలని ఆమె కోరారు. ఇలాంటి సంఘటనలు గిరిజన ప్రాంతంలో జరగడం దారుణమని, వసతి గృహాల్లో విద్యార్థినులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రేమ పేరుతో తమ జీవితాలు పాడు చేసుకోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. తాము తరచుగా ఆశ్రమ బాలికల వసతి గృహాల్లో మరియు తరగతి గదుల్లో వారు ఎలా నడుచుకోవాలో తెలియ జేయడం జరుతుందని, అదే విధంగా పోలీస్ అధికారులు కూడా సమావేశాలు ఏర్పాటు చేసినా ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆమె అన్నారు.అదే విధంగా పదవ తరగతి లోపు విద్యార్థి, విద్యార్థినుల మొబైల్స్ పాఠశాలలలో నిషేదించాలని, దీనిపై జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కృష్ణ కుమారి కోరారు.

## ప్రపంచ తెలుగు సాహితీ కళా

## జాతరకు గొట్టిముక్కుల నాసరయ్య కు ఆహ్వానం



**అక్టోబర్ 10 (అఖండభూమి):** అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి 28 ప్రపంచ రికార్డులు సాధించిన సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి సారధ్యంలో ఈ నెల 19, 20 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్ల నందు 24 గంటల పాటు జరిగే ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతర కార్యక్రమానికి పాల్గొనేందుకు శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక కవి, రచయిత, తెలుగు అధ్యాపకులు గొట్టిముక్కుల నాసరయ్యకు గురువారం ఆహ్వాన పత్రం అందజేశారు, ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ మహోత్తకరమైన సాహితీ యజ్ఞంలో నన్ను కూడా భాగస్వామ్యం చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ గారికి, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆందోళనకు తాత్కాలికంగా బ్రేక్



**కాత్రేనికోన, అక్టోబర్ 10 (అఖండభూమి):** కాత్రేనికోన మండలం ఉప్పూడిలో ఓఎన్జిసి కార్యకలాపాలు నిలుపుదల చేయాలని గ్రామస్తులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. గురువారం ఓఎన్జిసి అధికారులు వీరితో చర్చలు నడిపారు. ఆదివారం ఎంపీ హరీష్ మాధుర్ సమక్షంలో సమస్యల పరిష్కారానికి మాట్లాడుకుందామని ఓఎన్జిసి అధికారులు తెలపడంతో ఆందోళనకారులు అంగీకరించినట్లు తెలిసింది. దీంతో తాత్కాలికంగా ఆందోళనకు బ్రేక్ పడింది.

# ఉత్తమ సర్పంచ్ కు సన్మానం



**కాత్రేనికోన, అక్టోబర్ 10 (అఖండభూమి):** ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికైన దంతులూరి సీతారామ కృష్ణంరాజును గురువారం ఘనంగా సన్మానించారు. గెద్దనపలి గ్రామ పంచాయతీ కార్యాల యం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాత్రేనికోన ఎస్సై అవినాష్ ,దాట్ల పవన్, ఆకాశం శ్రీనివాస్ ముదునూరు రంగరాజు, చెల్లి సురేష్, దొమ్మేటి పల్లవి, కార్యదర్శి ఎం టి వి వర్మ వీఆర్వో పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# కూటమిలో కుంపటి పెడితే సహించేది లేదు


### పాడేరు ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి



**జి మాడుగుల అక్టోబర్ 10 అఖండ భూమి:** పాడేరు నియోజక వర్గం లో కూటమి నాయకుల మధ్య కుంపటి రాజేస్తే సహించేది లేదని పాడేరు నియోజక వర్గ టిడిపి ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి అన్నారు.బుధవారం జి. మాడుగుల మండల పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా ఆమె మాట్లాడుతూ పాడేరు నియోజక వర్గం లో తెదేపా నాయకుల కు విచ్ఛిన్నం చేసి తమ స్వార్థ రాజకీయాలు చేస్తున్న వారు తమ పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అందరూ బాధ్యతగా కృషి చెయ్యాలని, వ్యక్తి గతంగా రాజకీయాలు చెయ్యడం సరికాదన్నారు.పార్టీలో పని చేస్తున్న కూటమి నాయకులకు ఇద్దరికీ పర్యాటక, ట్రైకర్ సంస్థ లలో డైరెక్టర్ ల గా పదవులు రావడం అభినందనీయమన్నారు. వీరిని సన్మానించినప్పుడు మండలం లో ఉన్న కూటమి నాయకులకు పిలవ కుండా కనీసం ఇంచార్జీ కు సమాచారం కూడా ఇవ్వకుండా సన్మానించడం పై విమర్శించారు. సీనియారిటీ ని పట్టించు కోలేదని తనపై ఆరోపణలు చేసిన నాయకులు ఇప్పుడు ఏమి చేశారని ప్రశ్నించారు. కార్యకర్తలను , నాయకులను కలుపుకెళ్ళడం లేదని విమర్శించిన నియోజక వర్గ నాయకులు ఒక మండలంలో క్యాడర్ ను ఎందుకు కలుపుకోలేదో చెప్పాలని అన్నారు. గ్రూప్ రాజకీయాలు చెయ్యడం మానేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె కోరారు. పార్టీ నిధులు ఖర్చు పెట్టి ఎన్నికలలో ఎవరు ఎవరికి ఓటు వేశారో తెలుసని,తన వద్ద నుండి బయటకు వెళ్లిన వారు తాను పంచిన ప్రేమను తనకు ఇచ్చి బయటకు వెళ్ళాలని సూచించారు. పార్టీలో కాస్త పడి పని చేస్తే తప్పక పదవులు వస్తాయని గ్రూప్ రాజకీయాలు చేస్తే వారి భవిష్యత్తు ఉండదని స్పష్టం చేశారు. దసరా తర్వాత నుండి తన కార్య క్రమంలో ప్రత్యేక షెడ్యూల్డు నిర్ణయించుకొని జి మాడుగుల మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈశ్వని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వంతల కొండల రావు, ప్రధాన కార్యదర్శి కొముదు కళ్యాణం, ఎంపీపీ వ%శీ%తల కళ్యాణి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులపర్తి గోవింద్, బొర్రా, నాగరాజు, ఎస్ వి వి రమణ మూర్తి, విశ్వ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దూపాడు సర్పంచి అనూష

## రతన్ టాటా నివాళులు అర్పించారులి



**అక్టోబర్ 10 (అఖండభూమి):** త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామం రతన్ టాటా మాటల్లో వర్ణించలేని ఒక గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి నిన్నటి రోజున నేల రాలింది,చాలా నిరాడంబరంగా సేవే ఊపిరిగా మీ జీవితం మొత్తం కూడా ఆదర్శంగా తీసుకునే విధంగా లిదేశాన్ని ప్రేమించే గుణం ఉన్న మహోన్నతమైన వ్యక్తి రతన్ టాటా అని అన్నారు. మీరు లేరు అన్న వార్త నిజంగా నమ్మలేని నిజం సార్, ఈ దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోవడం నిజంగా బాధాకరం. భారతమాతకు ఆయన చేసిన సేవలు ఆయన ముందు తరాలు వారి ఎప్పటికీ మర్చిపోలేరు, అందరికీ మీరు స్ఫూర్తిదాయకంగా ఉంటారు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని మనసు పూర్తిగా కోరుకుంటూ ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయిత్ అన్నారు.


## ఈనెల 14నుండి20వరకు పల్లె పండుగ వారోత్సవాలు

### ఎంపీడీవో మేరీ రోజ్




**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 10 (అఖండభూమి):** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20 వరకు పల్లె పండగ పేరుతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మేరీ రోజు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గత ఆగస్టు 23న గ్రామసభలో చేసిన తీర్మాలను ఆధారంగా పల్లె పండుగ కార్యక్రమంలో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పనులునూ ఈ నెల 21 నుండి ప్రారంభించి జనవరి నాటికి పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలియజేశారు.

## నూతన వధూవరులకు గాదె మధుసూదన్ రెడ్డి



### అభినందనలు

**పిట్టలవానిపాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి) :** పిట్టలవానిపాలెం మండల కేంద్రం లో ఎస్సీ కాలనీలో నూతన వివాహ వేడుకల్లో వధూవరులు చి వంశీ చి ల సౌ సంధ్య లను బాపట్ల నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూధన రెడ్డి ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు ఆయన వెంట గోవతోటి విజయ్ దేగల రవి రెడ్డి కుంచల కిరణ్ కుమార్ రెడ్డి గాదె గోపిరెడ్డి అలవల అశోక్ రెడ్డి పులి దినేష్ రెడ్డి దొంతి రెడ్డి గోపిరెడ్డి మరియు గాదె యువసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆత్మబంధువు గాదె మధుసూదన్ రెడ్డి



పిట్టలవానిపాలెం (అక్టోబర్ 10 అఖండ భూమి) : పిట్టలవానిపాలెం మండల కేంద్రం రెడ్ల పాలెం గ్రామంలో పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి(32) ఇటీవల పాముకాటుకు గురై చనిపోయిన విషయం తెలుసుకొని వారి స్వగృహములకు వెళ్లి భార్య పిల్లలకు ధైర్యం చెప్పి 10,000 ఆర్థిక సహాయాన్ని బాపట్ల నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి అందజేశారు ఆయన వెంట గోవతోటి విజయ్ దేగల రవి రెడ్డి కుంచల వీరరాఘవరెడ్డి అలవల అశోక్ రెడ్డి తుమ్మ శివారెడ్డి మరియు యువసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా ఖమ్మం హైవే (బాలెంల) ఫ్లైఓవర్

**ఈ సంవత్సరం ఇదే ప్లేస్లో 20 కి మించిన ఆక్సిడెంట్లు**

**రోడ్డున పడ్డ ఎన్నో కుటుంబాలు**

**ఎన్ని ప్రమాధాలు జరిగినా నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టని రోడ్ అధికారులు**

**ఫ్లైఓవర్ దిగేప్పుడు డౌన్ ఎక్కువగా ఉండడం, రోడ్డు పక్కన కంపచెట్లు, స్పీడ్ బ్రేకర్లు సరిగా ఏర్పాటు చెయ్యకనే ప్రమాదానికి కారణం అంటున్న స్థానికులు**






**సూర్యాపేట,అక్టోబర్ 10, (అఖండ బూమి):** సూర్యాపేట రూరల్ బాలెంలలో ఘోర రోడ్డుప్రమాదం. స్థానిక బాలెంల పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్ వద్ద కార్ ని డీకొట్టిన ఆర్ టీ సి బస్. భద్రాద్రి కొత్తగూడెం కి చెందిన రవీంద్ర పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లి తిరుగు ప్రయాణంలో ఖమ్మం హైవే బాలెంల ఫ్లైఓవర్ వద్ద టీ కోసం ఫ్లైఓవర్ కిందకు దిగి జనగాం రోడ్ వైపు వస్తుండగా జనగాం నుండి సూర్యాపేట వెళ్తున్న బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డప్పటికి కార్ పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలానికి చేరుకోవడం, అక్కడ ఉండే వీధి వ్యాపారులపై నెపం నెట్టడం తప్పా, ప్రమధాలకి కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలం అవుతున్న అధికారులంటూ స్థానికుల గుసగుసలు. ఈ సందర్భంగా సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు మాట్లాడుతూ ఫ్లైఓవర్ దిగే సమయంలో డౌన్ ఎక్కువయ్యింది. అలాగే దానికి కావాల్సిన ఎత్తులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చెయ్యకపోవడం అని అన్నారు. అలాగే ఇదే ప్రమాదాన్ని ఉదాహరణగా తీసుకుంటే కారణం ఫ్లైఓవర్ దిగుతున్నప్పుడు డౌన్ ఎక్కువగా ఉండడం, స్పీడ్ కంట్రోల్ కావడానికి సరైన స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ముఖ్యంగా జనగాం - సూర్యాపేట రోడ్ నుండి ఏమొస్తుందో కనిపించకుండా ఉన్న కంపెచెట్లు అని తెలియజేసారు. అధికారులు స్పందించాలు, ప్రేమధానికి కారణాలు విశ్లేషణ చేసి, ఇంకో ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.

# కులాల వారీగా జనగనన డిమాండ్ సరైనదే




### సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక స్పష్టం

**సూర్యాపేట, అక్టోబర్ 10,(అఖండ బూమి):** 1931 తరువాత మళ్ళీ ఇప్పటివరకు జరిగిన జనగనన లు అన్నీ ఆర్థిక, సామాజిక గణనలే కానీ సమగ్రంగా కులాల జనాభాను శాస్త్రియంగా లెక్కించినవి కావు. కాబట్టి ప్రజల నుండి వస్తున్న కులాల వారీ జనగనన డిమాండ్ సరైనదే నని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కులాల వారీగా జనగనన జరపాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య అన్నారు.డిటిఎఫ్ కార్యాలయం లో జరిగిన వేదిక సమావేశంలో ఆ యన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారంగా ఆయా కులాలకు ప్రభుత్వం నిధులు కేటాయించా లన్నా, చదువులలో, ఉద్యోగాలలో, రాజకీయాలలో ఆయా కులాలకు సముచిత స్థానం దక్కాలన్నా ఖచ్చితమైన చట్టభద్ధమైన లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉండాలి అన్నారు. న్యాయస్థానాలు కూడా తీర్పులు ఇవ్వాలంటే చట్టభద్ధమైన లెక్కల మీదే ఆధారపడతాయి అన్నారు.సమగ్ర కులగనన ద్వారా వాస్తవంగా ఇప్పటికీ ఎలాంటి లబ్ది పొందని కులాల ను గుర్తించి వారికి కూడా సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ అవకాశాలను కల్పించడం కొరకు ఎస్సీ, ఎస్ టి, బిసి లను ఎ బి,సీ, డి లుగా మాత్రమే కాదు అవసరం అయితే జడ్ వరకు కేటగిరీలుగా విభజించి అయిన సామాజిక న్యాయం ను అన్ని కులాల కు అందించాలి అన్నారు.క్రిమిలేయర్ విధానాన్ని పటిష్టంగా అమలు జరిపి రిజర్వేషన్ ఫలాలు ఆయా కులాలలో పేదలకు మాత్రమే అందేలా చూడాలి అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికే భిన్నంగా ఇవ్వబడిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లను వెంటనే ఎత్తివేయాలి అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ కింద ఇటీవల ఉద్యోగం పొందిన వారి ఆర్థిక వెనుకబాటు తనం నిజమేనా అన్నది తిరిగి విచారణ జరపాలి అన్నారు.ఇప్పటివరకు అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలు అనేకం ఉన్నాయి అన్నారు.ఈ కార్యక్రమం లో వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు ఆనంద్ భాస్కర్, సి. హెచ్ వెంకటయ్య,బి దేవేందర్, డి. వెంకన్న,నారబోయిన వెంకట్ యాదవ్, కరీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన బతుకమ్మ తో జగదీష్ రెడ్డి దంపతులు

పేట క్యాంపు కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సందడి..



**సూర్యాపేట, అక్టోబర్ 10,(అఖండ బూమి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రారంభమైన సద్దుల బతుకమ్మ సంబరాలు సందడిగా కోనసాగుతున్నాయి. మహిళ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యురాళ్లు, పెద్ద ఎత్తున మహిళతో కలిసి జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీతాజగదీష్ రెడ్డి, సోదరిమణి కట్ట రేణుకశేఖర్ రెడ్డి లు పేర్చిన బతుకమ్మ తో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఫోటోలు దిగి సందడి చేశారు.

## డీఎస్సీ విజేతకి ధూపాటి సతీష్ సన్మానం



**ఏటూరునాగారం, అక్టోబర్ 10 (అఖండభూమి):** ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో 4 వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఏటూరునాగారం మండలం లోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన అఖిల్ ను ఆశయం గ్రంథాలయ నిర్వహణ కర్త ధూపాటి సతీష్ ను గ్రంథాలయ కమిటీ సభ్యులు సన్మానించారు ఈ సందర్భంగా ధూపాటి సతీష్ మాట్లాడుతూ ఆశయం గ్రంథాలయం నిరుపేద విద్యార్థుల కోసమే పెట్టడం జరిగిందని ఇలా గ్రంథాలయాలను సద్వినియోగం చేసిన వాళ్లే భవిష్యలో ప్రతిభ కనబరుస్తూ ఒక మంచి సమాజాన్ని నిర్మిస్తారని చెప్పడం జరిగింది. అఖిల్ సాధించిన ఈ విజయం తను సమాజంలో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రేరణ నిస్తుందని ధూపాటి సతీష్ అన్నారు.అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాపార దిగ్గజం కీర్తిశేషులు
## రతన్ నవల్ టాటా కు నివాళి



**ఏటూరునాగారం, అక్టోబర్ 10 (అఖండభూమి):** ఆదివాసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండలం ఆకుల వారి గణపురం కొమురం భీం జంక్షన్ లో వ్యాపార దిగ్గజం కీర్తిశేషులు రతన్ నవల్ టాటా ఆకస్మిక మృతి కి సంతాపం తెలియజేశారు. రతన్ టాటా దూరదృష్టి కలిగిన వ్యాపారవేత. భారతదేశ అభివృద్ధికి తోడుపడినటువంటి వ్యక్తి. ఇతను బలహీన వర్గాల ప్రజల కొరకు విద్య వైద్యం తన సంపాదనలో సగభాగం కేటాయించేవారు. అలా అందరికీ ఆప్తుడయ్యాడు. భారతదేశంలో వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వ లక్షణాలను అందించి వారికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడుతూ వారికి అశ్రునివాళిని అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పోదెం కృష్ణ ప్రసాద్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కోటి రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, నల్లబోయిన కోటయ్య గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, తుడుందెబ్బ మండల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



**ములుగు, అక్టోబర్ 10 (అఖండభూమి):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ స్ఫూర్తితో ప్రకృతిని, చెరువులను కాపాడుకుందాం చెరువులకు బతుకమ్మకు అవినాభావ సంబంధం ఉంది. చెరువులు నిండితేనే మన పంటలు పండుతాయి పంటలు పండుతేనే మనం పండుగ చేసుకోగలుగుతాం అందుకే అందరము చెరువులను కాపాడుకుందాంఅని,బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ వర్షాకాలం ముగుస్తున్న సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటాం చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ చప్పట్లతో ఆడుతూ గొంతెత్తి పాడటం వల్ల ఆనందం, ఆరోగ్యం కలుగుతాయి ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చి పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ..పూలను పూజిస్తూ, చెరువులను ఆరాధిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటాపురం పోలీస్ శాఖ సహకారంతో
## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ



**వెంకటాపురం, అక్టోబర్ 10 (అఖండభూమి):** వెంకటాపురంలోని మహాలక్ష్మి వీధికి చెందిన మడకం శ్రీను వయసు 60 సంవత్సరాలు వయస్సు గల ఇతనికి తన రెండు కాళ్ళు వైద్యులు కొన్ని సంవత్సరాల క్రితం ఆరోగ్యానికి తీసివేయడం జరిగింది. చేయూత ఫౌండేషన్ ద్వారా విషయం తెలుసుకున్న వెంకటాపురం ఏ.ఎస్.ఐ అక్బర్ బాషా వెంటనే స్పందించి మడకం శ్రీను కొరకు చేయూత ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ తెప్పించి, వెంకటాపురం పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్.ఐ కె.తిరుపతిరావు చేతుల మీదుగా గురువారం వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ కె. ఆంజనేయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక కార్యక్రమం



**భద్రాచలం,అక్టోబర్ 10 (అఖండ భూమి):** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో జిల్లా నందు నాలుగు రోజుల దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండల పరిషత్ కార్యాలయము భద్రాచలం నందు దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 126 మంది దివ్యాంగులను బ్యాటరీ ట్రైసైకిల్స్,ట్రైసైకిల్స్,వీల్ చైర్స్,వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు మరియు కృత్రిమ అవయవాలు,చంకకర్రలు కొరకు ఎంపిక చేయడం జరిగింది.ఈ సహాయ ఉపకరణాలు ఆలింకో నుండి అందిన వెంటనే పంపిణీ చేయబడతాయి. నేటి ఎంపిక శిబిరానికి హాజరు కాలేని వారు రేపు ఐ.డి.ఓ.సీ.కార్యాలయం పాల్వంచ నందు జరిగే దివ్యాంగుల ఎంపిక శిబిరానికి హాజరు కావొచ్చును.ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ.ఈ.ఓ. శ్రీనివాస్,సీ.డి.పి.ఓ.నవ్య శ్రీ, అలింకో సిబ్బంది రష్మి రంజాన్ శెట్టి,అభిషేక్ ద్వివేది,సూపర్వైజర్స్ సౌమ్య,అనసూర్య, రాజేశ్వరి,వర ప్రసాద్, నరేష్,ప్రవీణ్,అంగన్వాడి టీచర్లు,దివ్యాంగులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా బిబిపేట్
## మండల్ లో ఈరోజు పెద్ద ఎత్తున బతుకమ్మల పండగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(అఖండ భూమి):** సందర్భంగా దుర్గామాత వద్ద ఆటలు పాటలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ ఆడపడుచులతో ఆటలు పాటలు తో బిబిపేట పండగ సందర్భంగా సంబరాలు నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కొలవడం జరిగింది .కాలనీ మాసులతో బతుకమ్మ సంబరాల్లో కొరివి నీరజ మాజీ ఎంపీటీసీ 5 30 నిమిషాలకు నుంచి ఆరు గంటల 30 నిమిషాల వరకు గంటసేపు ఆడపడుచులతో బతుకమ్మ సంబరాల్లో ఆడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆల్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఆడపడుచులు అక్కలు చెల్లెళ్లు అన్నలు తమ్ముళ్లు అందరూ ఈ పండగను బ్రహ్మాండంగా జరుపుకోవడం జరిగింది

## గ్రామ గ్రామాన ఘనంగా సద్దుల
## బతుకమ్మ పండుగ బతుకమ్మ ఆడుతున్న మహిళలు







**అక్టోబర్ 10 (అఖండభూమి):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు మండల ప్రజలు సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా మణులు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణకే పరిమితమైన ప్రకృతి పండుగ అశ్వయుజమాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు జరుపుకుంటారు తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం పువ్వులనే పూజించే విధానం ఈ పండుగ విశిష్టత గత వెయ్యి సంవత్సరాల నుండి బతుకమ్మను గౌరమ్మగా పూజిస్తాము తెలంగాణ ప్రజలు వర్షాకాలం చివరిలో శీతాకాలం ప్రారంభంలో వస్తుంది దసరాకు ఒకటి రెండు రోజుల తేడాలో వస్తుంది ఇప్పుడు సద్దుల బతుకమ్మ జరుపుకుంటున్నాం తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కలిగించే రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించింది నేడు విదేశాలలో సైతం బతుకమ్మ ఆడుతున్నారు విమలం సంధ్య అక్క వామపక్ష బావజలం ఉన్నవారు బడుగుల బతుకమ్మ ప్రచుర్యంలోకి తెచ్చారు క్రీస్తుశకం 1997 వేములవాడ చాళుక్యుల పరిపాలించే వారు వారి వేములవాడ రాజేశ్వరుణ బాగా ఆదరించేవారు ఆపదలో ఉన్నప్పుడు వారు వేములవాడ రాజేశ్వరి మాతాను ప్రార్థించే వారు స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివలింగాన్ని ప్రతిష్టించారు నిజాంనవాబుల దురగతాలను జానపదాల రూపంలో స్త్రీలు పాడుకునే వారు తమ శ్రమను హక్కులను లిప్ లేని పాటలు జానపదాలు రూపంలో పాడుకునేవారు తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ చీరలు పంపిణీ తెలంగాణ జాగృతి ద్వారా కవిత ఆధ్వర్యంలో విశ్వవ్యాప్తి అయింది ఈ పండుగ నేడు పోటాపోటీగా జరుపుకున్నారు రోజు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటే నేడు బతుకమ్మ ఆదే తీరు మారింది డీజే పాటలకు అనుగుణంగా విభిన్న స్టెప్పులతో ఆడుతున్నారు అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్ములు ఒక్క దగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులో నిమజ్జనం చేసి ముత్తైదువులు ఒకరి వాయినాలు ఇచ్చుకుంటారు పెళ్లయిన ఆడపిల్లలను ఇంటికి అతిదులుగా పిలుచుకొని చీర సారె పెడతారు ఈ కార్యక్రమంలో మహిళా మణులు గ్రామస్తులు తరుతరులు పాల్గొన్నారు

## ఆర్కేఎడ్యుకేషనల్ వాలంటరీ సేవలుఅమోఘం



### ఎస్ కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి



**వేపాడ అక్టోబర్ 10 (అఖండభూమి):** శృంగవరపుకోట కేంద్రంగా 13ఏళ్ళుగా దిగ్విజయంగా నడుపుతున్న ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ వాలంటరీగా అందిస్తున్న సేవలు అమోఘమని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రశంసించారు. ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ అధినేత ముక్కా రామకృష్ణ స్వగ్రామం అరిగిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం ఉత్తరాంధ్రలోని పలు గ్రామాలకు చెందిన 150 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున యూనిఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే కోళ్ళ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంప కృష్ణ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి తదితరుల చేతుల మీదుగా యూనిఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లడుతూ గత 13ఏళ్ళ నుంచి ఎస్ కోట కేంద్రంగా నిరుపేద విద్యార్థులకు ఉచిత రీతిన విద్యను అందిస్తూ మరో ముందడుగు వేసి యూనిఫారాలను కూడా సమకూర్చడం ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ అధినేత ముక్కా రామకృష్ణ ఎంతైనా అభినందనీయుడని కొనియాడారు.సహృదయంతో రామకృష్ణ అందిస్తున్న సేవలకు ఎటువంటి సహకారం కావాలన్నా తానెల్లపుడు సిద్దంగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంప కృష్ణ మాట్లడుతూ ఆర్కే ఎడ్యుకేషనల్ సర్వీసెస్ భవిష్యత్తులో మరింతగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థికి చదువే ఆస్తి అని తాత తండ్రుల తర్వాత తరంలో మనమంతా విద్యలో రాణిస్తూ అమెరికా వంటి దేశాలలో కూడా కొలువులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బానాది ఎంపీటీసీ గొంప తులసి,మాజీ ఎంపీటీసీ పడాల వెంకటరమణ, జనసేన నాయకుడు జొన్నపల్లి సత్తి బాబు ,దములూరి గోవిందరావు, గోకేడ రమణ, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, గొర్రుపోటు రాము, గొర్రుపోటు ప్రసాద్, రోహిణికుమార్, గుంట్రూతు ముత్యాలు, ఏడువాక మురళి, గండిపడాల మణికంట, సమ్మింగి గౌరీ శంకర్, తొండవరపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూల మొక్కలతో పెళ్ళి పిలుపు



జగ్గయ్యపేట యువకుడు ప్రవీణ్ కుమార్ బొడ్డు
వినూత్న ఆలోచన.
సహకరించిన హరిత సొసైటీ.
గ్రామస్తులు,బంధువులతో సహా సర్వత్రా హర్షం.
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి ప్రధమ కర్తవ్యం.

**వేపాడ, అక్టోబర్ 10 (అఖండభూమి):** మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన హరిత సమగ్ర గ్రామీణభివృద్ధి సొసైటీ కన్వీనర్ ఆర్.హరిబాబు అదే గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్ కుమార్,లక్కవరపు కోట మండలం లింగం పేట గ్రామానికి చెందిన యడ్ల సంధ్య తమ వివాహ వేడుక సందర్భంగా ఖరీదైన వివాహ ఆహ్వాన పత్రిక బదులుగా పూల మొక్కలతో పెళ్ళి పిలుపు చేస్తున్న కార్యక్రమానికి అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మన ఇంట్లో జరిగే వేడుక ఏదైనా మొక్కలు నాటే సంస్కృతిని ఇప్పటి తరానికి అలవాటు చేయాలని,దీని ద్వారా నేటి తరం పిల్లల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల సామాజిక స్పృహను పెంపొందించిన వారమవుతామన్నారు. ఎంత ఖరీదైన వివాహ ఆహ్వాన పత్రిక అయినా తెరచి ఎవరూ చూడటం లేదని,దానికి బదులు వివాహ సమయాన్ని తెలియజేసే ఒక చిన్న ట్యాగ్ తో కూడిన మొక్కను కానుకగా ఇస్తే కనీసం దానిని ఇంట్లో పెంచుకోవడం ద్వారా పర్యావరణానికి ఎంతోకొంత మేలుచేయవచ్చనే ఆలోచనతోనే ఈ ఆలోచన చేసామని వధూవరులు ప్రవీణ్ కుమార్, సంధ్యలు అన్నారు.తమ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ,గ్రామీణాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ఏర్పాటు చేసిన హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థలో సభ్యులందరూ తమ గృహాల్లో జరిగే వేడుక ఏదైనా మొక్కలు నాటి,సంరక్షించడం ఒక ఆనవాయితీగా అలవాటు చేసుకున్నామని హరిత సొసైటీ గౌరవ సభ్యులు మహేష్ పల్లి అన్నారు. ఇదే సందేశాన్ని సమాజం అంతా విస్తృతం చేయాలనే ఆలోచనతో విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలో పలు పాఠశాలలు, కళాశాలలు,వివిధ సామాజిక మాధ్యమాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జగ్గయ్యపేట, చందులూరు, లింగం పేట గ్రామాల్లో సుమారు 550 గృహాలకు పూలమొక్కలు అందించి శుక్రవారం జరగబోయే తమ వివాహవేడుకకు బంధువులను ఆహ్వానించారు. పర్యావరణ సామాజిక స్పృహతో వినూత్న రీతిలో స్వాగతం పలుకుతున్న ప్రవీణ్ కుమార్, సంధ్యలను,ఇటువంటి ఆలోచనకు రూపకల్పన చేసి సహకరిస్తున్న హరిత సొసైటీ సేవలను పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో హరిత సొసైటీ సభ్యులు ఆర్.కృష్ణ,జి.అవతారం, కె.శ్రీనివాస్,వధూవరుల తల్లిదండ్రులు బొడ్డు రమణ,భవాని మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోకరాజు మూర్తి రాజును పరామర్శించిన మాజీ
## మంత్రి తనయులు గాదె మధుసూదనరెడ్డి



**పిట్టలవానిపాలెం అక్టోబర్ 10 (అఖండ భూమి) :** పిట్టలవానిపాలెం మండలంలోని గోకరాజు నల్లి బోయిన వారి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి,పిట్టలవాని పాలెం ఏపీ సిఎస్ మాజీ చైర్మన్ మూర్తి రాజు అమ్మ స్వర్గస్తులు అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తనయులు గాదె మధుసూదన రెడ్డి గురువారం మూర్తి రాజును అయన స్వగృహము నందు కలిసి కీర్తిశేషులు గోకరాజు అల్లూరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేగల రవి రెడ్డి, గోవతోటి విజయ్ కుంచల వీర రాఘవరెడ్డి మారుబోయిన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ కు భక్తులు బతుకమ్మ బోనాలు సమర్పణ

మేడిపోయిన చిన్న సత్య దంపతులచే పడిపూజ



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 10:** మండల కేంద్రమైన కొయ్యూరు గ్రామంలో వెలిసిన కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహూత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గమ్మ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు భవాని భక్తులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకు బోనాలు సమర్పించారు. అలాగే సమీప ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మేడిపోయిన చిన్న సత్య దంపతులచే పడిపూజ కార్యక్రమాన్ని భవాని మాల ధారణ భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. కోలాటలు, బతుకమ్మ నృత్యాలు, భజన కార్యక్రమాలతో దుర్గమ్మ ఆలయం వద్ద పండుగ వాతావరణం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజు, రాజశేఖర్, గాలి దేవుడు వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జైభీమ్ యూత్

## క్యాన్సర్ చికిత్స కోసం రూ 8వేల వితరణ

## హర్షం వ్యక్తం చేసిన వేపాడ గ్రామస్తులు రోగి కుటుంబీకులు



**వేపాడ అక్టోబర్ 10 (అఖండభూమి):** మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన జైభీమ్ యూత్ మానవత్వం చాటుకున్నారు. గతంలో కూడా అనేక మంది అభాగ్యులకు అండగా నిలిచిన జై భీమ్ యూత్ సభ్యులు తాజాగా గ్రామానికి చెందిన కొలుపూరి రమణ అనే వ్యక్తి కొద్ది రోజులు నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని సుమారు 8వేల రూపాయలు సమకూర్చి చికిత్స నిమిత్తం గురువారం బాధితుడికి అందజేశారు. జై భీమ్ యూత్ సభ్యులు చేసిన వితరణ పట్ల గ్రామస్థులతో పాటు బాధితుడి కుటుంబీకులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## సబ్ పోస్ట్ మాస్టర్ బి.కృష్ణా నాయక్




**పత్తికొండ అక్టోబర్ 10(అఖండ భూమి):** పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియో గం చేసుకోవాలని పత్తికొండ సబ్ పోస్టు మా స్టర్ .బి కృష్ణా నాయక్ తెలిపారు. 2024 పో స్టల్ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థా నిక పోస్ట్ ఆఫీస్ సమీపంలో చుట్టు పక్కల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం ద్వారా నడవబడుతున్న పోస్టల్ సేవ లలో పోస్టల్ జీవిత బీమా (పీ ఎల్ ఐ), మరి యు గ్రామీణ పోస్టల్ జీవిత భీమాలను ప్ర తి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. పోస్టల్ బీమాలో సభ్యత్వం ఉన్న వారి లో కుటుంబంలో అనుకోకుండా మరణించి నట్లయితే వారి కుటుంబానికి పోస్టల్ సేవ లు ఆర్థికంగా అండగా నిలబడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు, పి వెంకటకృష్ణ, కే సుజాత,పోస్టల్ అసిస్టెంట్లు సి. పాండురంగ స్వామి, వి. వేణుగోపాల్, పోస్టల్ సిబ్బంది మహబూబ్ బాషా,యు.ర మేష్,ఎస్ఎండి షబ్బీర్,యు.నాగేష్, ఎలస్ శివ,ఎం శ్రావణి,మీటేనాయక్,కే.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మగా కొలువు దీరిన శ్రీ కన్యకా పరమేశ్వరి



**పత్తికొండ అక్టోబర్ 10 ( అఖండ భూమి):** పత్తికొండ పట్టణంలోని స్థానిక పాతపేటలో అతి పురాతన ఆలయం శ్రీ కన్యకా పరమే శ్వరి మాత దేవాలయం దేవీ శరన్నవరాత్రు ల్లో భాగంగా కన్యక పరమేశ్వరి మాత దుర్గ మ్మ అలంకరణలో దర్శనమిచ్చారు. శరన్న వరాత్రుల సందర్భంగా గురువారం ఉద యం నాలుగు గంటల నుండి అమ్మవారి కార్యక్రమాలు మొదలయ్యాయి అమ్మవారి అభిషేకం పూజ కార్యక్రమాలు అనంతరం అమ్మవారికి దుర్గదేవి అలంకరణ అనంత రం అమ్మవారు ప్రజలకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు శ్రీ కాంత్ స్వామి ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అమ్మవారి శరన్నవరాత్రులను ఆల య కమిటీ నిర్వాహకులు ఈర్లదిన్నె రమేష్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇర్లదిన్నె రమేష్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణ ప్ర జలు శ్రీమాత్ కన్యకా పరమేశ్వరి శరన్నవ రాత్రులను ప్రతిరోజు అమ్మవారిని దర్శించు కున్న వారికి వారి ఇంట సిరుల పంట కురి పించడం జరుగుతుందని అందుచేత భక్తా దులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలియజేశారు. సాయంత్రం ఐదు గంటల నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పలు పూజా కార్యక్రమాలు నిర్వ హించుకుని అనంతరం అమ్మవారి తీర్థ ప్ర సాదాలను తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్ర మంలో పత్తికొండ ఆర్యవైశ్య సంఘం స భ్యులు చెక్క గోపాల్, చిత్రాల శేఖర్, అమ రావతి సుమంత్, దూదేకొండ కృష్ణయ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.


# ఎల్.ఆర్.ఎస్. సర్వే ను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**అక్టోబర్ 10 (అఖండభూమి):** అన్నారు. గురువారం రోజున పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్.ఆర్.ఎస్. తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తూ, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి. సెంటర్ రిజిస్టర్ లను పరిశీలించారు. స్టార్స్ ను తనిఖీ చేస్తూ మందులను సక్రమంగా పంపిణీ చేయాలని, పనికిరాని ఎక్విప్మెంట్ లను తీసివేయాలన్నారు. లాబరేటరీ లో చేస్తున్న పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో టాయిలెట్స్ లేని కారణంగా సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం లోని ప్రజా పాలన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి నిర్వహణ సరిగా లేదని, ఇంటింటి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా లేనందున ఏం. పి. ఒ., పంచాయతీ కార్యదర్శి లకు నోటీసు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీంద్ర కుమార్, డా. విజయ లక్ష్మి, మండల పరిషత్ అధికారి వి.కమలాకర్, తహసీల్దార్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 14 నుంచి పల్లె పండుగ

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్...



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 10. (అఖండ భూమి ):** ఈ నెల 14 నుంచి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరెట్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆగస్ట్ 23వ తేదీ ఒకే రోజు జిల్లాలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, గ్రామసభల్లో తీర్మానం చేసిన పనులను ప్రారంభించేందుకు, పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా మొదలు పెట్టాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ

## అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఏటూరునాగారం, అక్టోబర్ 10 (అఖండభూమి):** ఏటూరునాగారం మండల కేంద్రం లో శివాలయం, రామాలయం, బొడ్రాయి కన్యకా పరమేశ్వరీ ఆలయ ప్రాంగణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బస్టాండ్ దగ్గర వాడవాడలా మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం వేకువజామున లేచి తీరొక్క పూలతో భక్తి శ్రద్ధలతో పేర్చి మొదలు ఇంట్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రి సమయంలో క్రొత్త వస్త్రాలు ధరించి బతుకమ్మలు చేత పట్టుకొని ఆటలు ఆడే ప్రదేశాలకు తరలి వెళ్లారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం దుర్గాదేవి అవతారంలో దర్శన మివ్వగా మహిళలు దుర్గాదేవిని స్మరిస్తూ జై బోలో అంబే మాతకు జై..అంటూ ఆయా ప్రాంగణంలో పూజలు నిర్వహించి మెదలు పెట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు రాత్రి సమయాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా లైటింగ్,డి జే సౌండ్ సిస్టం వాటర్ సమకూర్చారు. అంతే కాకుండా స్థానిక ప్రొబేషనరి ఎసై లు సీఆర్పీఎఫ్ సివిల్ పోలీసులతో అప్పుడు అప్పుడు ఆకతాయిలతో మహిళలకు ఇబ్బందులు ఆటంకం కలగకుండా పెట్రోలింగ్ నిర్వహించారు.

# శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రుల్లో 8వ రోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యానం అక్టోబరు 10 (అఖండ భూమి):** యానంలో వేంచేసిన శ్రీ లలితాదేవి అమ్మవారి నవరాత్రుల్లో 8వ రోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు ప్రత్యేక పూజలు-కుంకుమా ర్చనలు-నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ బ్రహ్మ- విష్ణు-శివ త్రిమూర్తులు కలిసి 10 చేతులతో శక్తివంతమైన స్త్రీ- రూపాన్ని సృష్టించారని దేవీ-నవరాత్రులలో భక్తులు దుర్గాదేవిని శక్తి దేవతగా తొమ్మిది అవతారాలను పూజిస్తారని,దుర్గాదేవి నవరత్నమణి దీపకాంతులతో ప్రకాశించే దేవతయని సింహ-వాహనారూడ దుర్గాదేవిగా ప్రకాశిస్తుందని-సింహం స్వారీ చేయడం కనిపిస్తుందని-సింహం శక్తిని-సూచిస్తుందని దుర్గాదేవిని త్రియాంబకే అని పిలుస్తారని దుర్గా అనేపదం అంటే కష్టములనుంచి ప్రజలను రక్షించేదని ప్రపంచములో సర్వోనుత్తమైన శక్తి దుర్గా-దేవియని దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా భక్తులను అమ్మవారు అనుగ్రహిస్తారని,ఈ అవతారంలో దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని పంచ ప్రకృతి మహాస్వరూపాల్లో మొదటిది దుర్గా- రూపం భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత, కోటి సూర్యప్రభలతో పూజిస్తే కనదుర్గ అమ్మవారి కరుణిస్తారని కనకదుర్గా అమ్మను అర్చిస్తే శత్రుపీడనం తొలగిపోతుందని సర్వత్రా విజయం ప్రాప్తిస్తుందని కనకదుర్గ కనకదుర్గ అమ్మవారికి ఎర్రని వస్త్రం సమర్పించి-ఎర్రటి అక్షతలు-ఎర్రటి పుష్పాలతో అమ్మను పూజిస్తే కనకదుర్గ అమ్మవారు కరుణిస్తారని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్ తెలిపారు.

# దుర్గమ్మ తల్లీ చల్లగా చూడమ్మా

## శ్రీ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మ విగ్రహం ఏర్పాటు .

## ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి



**పత్తికొండ అక్టోబర్10(అఖండ భూమి):** పత్తికొండ పట్టణంలో స్థానిక బొగ్గుల చావడి ముందు శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యం లో దుర్గమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలు గుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గా మాత విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం ముఖ్య అతిథులకు తీ ర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గామాత యూత్ సభ్యులు మాట్లాడు తూ శరన్నవరాత్రుల్లో భాగంగా పత్తికొండ పట్టణంలో బొగ్గుల చావడి ఆవరణలో శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యంలో విగ్రహా న్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అమ్మ వారి ఆశీర్వాదం కోసం యూత్ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ని ర్వహించుకోవడం జరుగుతుంది .దుర్గామా తను దర్శించుకోవడానికి వచ్చిన ముఖ్య లుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షు లు సాంబశివరెడ్డి హాజరు కావడంతో ఆ యనకు పూలమాలవేసి శాలువా కప్పి స న్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి,శ్రీ దుర్గా మాత యూ త్ అసోసియేషన్ సభ్యులు డెకరేషన్ హు స్సేన్, వీరు బాబు, కుమార్, బొగ్గుల చావడి ముజావర్ హుస్సేన్, (గిడ్డు), నారాయణ, సన్నీ, వినోద్, శివ, కార్తీక్, సురేష్, పవన్, మురళి, వీరేష్, తిక్క రమేష్, ఉల్లిగన్న, మీరా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబజార్ ను , ఏరియా ధర్మ హాస్పిటల్ ను, చెంచు గుడాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

జిల్లా ఇన్చార్జి అఖండ భూమి ఎర్రగొండపాలెం



**అక్టోబర్ 10 (అఖండభూమి):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా , వైద్యులకు సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, యర్రగొండపాలెం కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్ టి ఆర్ వైద్య సేవల కౌంటర్ ను, రోగుల రిజిస్ట్రేషన్ రూమును సందర్శించి రిజిస్ట్రేషన్ రికార్డ్స్ ను, స్త్రీలు, పురుషుల సర్జికల్ వార్డులను, డయాలసిస్, క్యాజువాలిటి రూములను, అత్యవసర సేవా విభాగంను, కాన్పులు, పిల్లల వార్డులను , నవజాత శిశు సంరక్షణ కేంద్రంను, ఐటిడిఎ ప్రత్యేక వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రి లో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యులకు సూచించారు. ఆసుపత్రి కి కొంత భాగం కాంపౌండ్ వాల్ నిర్మించాల్సి వుందని, అలాగే ఆసుపత్రి ఆవరణలో లెవలింగ్ చేయాల్సి ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యదీద్యా, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, తహశీల్దార్ బాల కిషోర్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా యదీద్యా, ఇతర అధికారులు ఉన్నారు. తొలుత యర్రగొండపాలెంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతుబజార్ ఆవరణలో లెవలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ మార్కెటింగ్ శాఖ ఎడి శ్రీ ఉపేంద్ర కుమార్ ను ఆదేశించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం, ఒంగోలు వారిచే జారీ చేయడమైనది.

# ఓం కారం రేషన్ మాఫియా పై మమ కారం

## నా చూపే సపరేటు ....

## నేను పక్కా లోకల్......

## రేషన్ దందా చేయాలంటే ఈ అధికారిని ప్రసన్నం చేసుకోవాలి




**బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 10 (అఖండ భూమి) :** బాపట్ల జిల్లా సివిల్ సప్లై ఆఫీసులో ఒక అధికారి ఏళ్లకు తరబడి దీర్ఘకాలికంగా బాపట్ల లోనే స్థానికంగా డిటీ గా మరియు జిల్లా అనంతరం జిల్లా సివిల్ సప్లై ఆఫీసులో ఒక అధికారిగా బాపట్లలోనే తిష్ట వేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ దారులపై గురిపెట్టి నెలవారి మామూళ్లకు తెరలేపి అక్రమ ఆస్తులను కూడ పెడుతున్న వైనం ఈ అధికారి చూపు అక్రమ రేషన్ వ్యాపారం చేసే వారిపై పడిందా ప్రతి నెల ఒకటి నుంచి ఐదో తారీకు లోపు ఇతని తాంబూలం సమర్పించుకోవాల్సిందే ఈ అధికారికి ప్రతినెల మామూలు ఇవ్వని రేషన్ మాఫియా పై ఓ కన్నేసి పక్క ప్లాన్ ప్రకారం అక్రమ రేషన్ పట్టుకొని కేసులు రాయడంలో ఇతను చేయతిరిగిన దిట్టలి. ఇతను శాలరీ కన్నా రేషన్ మాఫియా ఇచ్చే అక్రమ వసూళ్ల 10 రెట్లు ఎక్కువ అని సమాచారంలి. జిల్లా పరిధిలోని రేషన్ డీలర్లకు ఏ రేషన్ మాఫియాకు ఇవ్వాలో ముందుగానే వారికి హుకుం జారీ చేస్తూ చాప కింద నీరుగా వ్యవహరిస్తూ దిశ దశల వ్యాప్తి చెందటానికి మూల కారణం ఈ అధికారేనని జిల్లా వ్యాప్తంగా రేషన్ మాఫియా బహిరంగంగానే తెలియచేస్తున్నారు రేషన్ డీలర్ల తో పాటు అక్రమ రేషన్ మాఫియాను ప్రోత్సహించటంలో ఇతను దిట్ట రేషన్ మాఫియాను అరికట్టడంలో స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తుంటే ఇతను ప్రయత్నం ఎన్నో ఏళ్లగా పాతికపోయినటువంటి రేషన్ మాఫియాతో చేతులు కలిపి క్యాష్ చేసుకుంటున్నాడని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇతను ఆగడాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి రేషన్ మాఫియాను అరికట్టాలని, పేదవాడి నోటి దగ్గరికి వచ్చిన కూడు ఇలాంటి పెద్ద వాళ్లకు అక్రమాస్తులు కాకూడదని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# సచివాలయం శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో

## రెండవ వార్డ్ లో మొక్కలు తొలగించు కార్యక్రమం...



**నర్సీపట్నం,అక్టోబర్-10( అఖండ భూమి ):** నర్సీపట్నం మున్సిపాలిటీలో రెండో వార్డు నందు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఇళ్ల లమధ్య ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించుట వంటి కార్యక్రమం ను జరిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటేషన్ అధికారి ప్రసాద్ గారు చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే వీధుల సిసి రోడ్లు కు ఇరువైపులా ఉండే మొక్కలు తుప్పలు వంటి వాటిని కూడా ఏరువేత కార్యక్రమంగా వీటిని తొలగించుట వంటి పనులు జరుగుతున్నాయన్నారు. అయితే నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలన్న ఉద్దేశంగా పరిసరాల పరిశుభ్రత పనులన్నీ చేపట్టడం జరుగుతున్నాయన్నారు. సానిటేషన్ ప్రసాదు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఇల్లుల మధ్య ఉండే గుబురు గా ఉండే మొక్కలను తొలగించుట వంటి పనులు చేపడుతుండటం పట్ల స్థానికంగా నివాసము ఉండు కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సానిటేషన్ ప్రసాదు,సచివాలయం సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనట్లుగా తెలియపరిచారు.

# గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 10 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు పీహెచ్ సి.డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం తద్వారా ఒత్తిడిని తగ్గించి చైతన్యం పెంపొందించడం జరుగుతుందన్నారు ప్రస్తుతం పని చేసే ప్రదేశాల్లో ఒత్తిడితో మానసిక ఆరోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది పని చేసే ప్రదేశంలో మానసిక ఆనందం అందించాలన్న నినాదంతో ప్రసారం చేస్తున్నాం మానసిక సమస్యలు ఉంటే చిన్నారులకు వైద్యంతోపాటు పెద్దలకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సను అందించేలా చర్యలు తీసుకున్నాం పి హెచ్ సి కు సైకాలజిస్టులను రప్పించి చికిత్స అందిస్తున్నాం వైద్య సలహాల కోసం. 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారు వారు వైద్యం కోసం సలహాలు సూచనలు ఇస్తారు డాక్టర్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ . బి. జే. వి. ప్రసాద్ ఏఎన్ఎంలు హెల్త్ సూపర్వైజర్లు నాయుడు హెచ్ వి పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# డీజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అజ్మేరా శ్యామ్ నాయక్ జన్మదిన వేడుకలు




**ఆసిఫాబాద్ అక్టోబర్ 10 (అఖండభూమి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రోజ్ గార్డెన్ లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్( డి జె ఎఫ్) గౌరవ అధ్యక్షుడైన అజ్మీర శ్యాం నాయక్ జన్మదిన వేడుకలను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అజ్మేరా శ్యాం నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , హెల్త్ కార్డులు మరియు విద్యావ్యవస్థలో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇప్పించడం కొరకు నిర్విరామంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డి జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శి సోగాల గౌతం, కోశాధికారి ముక్క సంపత్, ఉపాధ్యక్షుడు దాగం బుచ్చయ్య , ప్రచార కార్యదర్శి తోడే హరీష్ రెడ్డి, డిజేఎఫ్ కమిటీ సభ్యులు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో టిటిడి ప్రత్యేక కార్యక్రమాల

**టీడీపీ పురాణ పండితులు చల్లా సత్యనారాయణ, టీడీపీ ధర్మ ప్రచారక్ డి పద్మరాజు**



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 10:** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మహర్నవమి, విజయదశమి పర్వదినాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టిటిడి పురాణ పండితులు చల్లా సత్యనారాయణ, టీటీడీ ధర్మ ప్రచారక్ పద్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు. దేవి శరన్నవరాత్రి మహూత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఈనెల 11, 12 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు విశాఖ జిల్లా గాజువాక మండలం చినగంట్యాడ త్రిశక్తి దేవాలయంలోను, అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండల కేంద్రంలోగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలోనూ, అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో గల కనకదుర్గ ఆలయంలోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహర్నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా ఆలయాల్లో లక్ష కుంకుమ పూజ, సామూహిక లలితా పారాయణం, విజయదశమి రోజున విజయదశమి విశిష్టత ప్రవచన కార్యక్రమాలు, అన్నమాచార్య సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రుణాల యాప్ లను నమ్మి మోసపోవద్దు



**వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి**

**వేపాడ అక్టోబర్ 10 (అఖండభూమి):** రుణాల యాప్ ను నమ్మి ఎవరూ మోసపోవద్దని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి హెచ్చరించారు.మండలంలోని పాటూరు గ్రామంలో డ్రగ్స్, లోన్ యాప్ లపై గురువారం చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ వాడడం, మోసపూరితమైన రుణ యాప్ లను నమ్మి వ్యక్తిగత వివరాలను తెలియజేస్తే ఆర్థికంగా దెబ్బతినడం తప్పదన్నారు. ప్రస్తుత సమాజంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి లేకుంటే మోసపోవడం తథ్యమని ఎస్సై దేవి హెచ్చరించారు.

# దుర్గమ్మ తల్లీ చల్లగా చూడమ్మా. తుగ్గలి నాగేంద్ర దంపతులు

**శ్రీ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మ విగ్రహం ఏర్పాటు .**

**ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ తుగ్గలి నాగేంద్ర దంపతులు.**



**తుగ్గలి అక్టోబర్ 10 అఖండ భూమి న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి లో సీతారాముల దేవాలయం ముందు శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యం లో దుర్గమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తుగ్గలి నాగేంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా దుర్గా మాత విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం ముఖ్య అతిథులకు తీ ర్థప్రసాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ దుర్గామాత యూత్ సభ్యులు మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా తుగ్గలి లో శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అమ్మ వారి ఆశీర్వాదం కోసం యూత్ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దుర్గామాతను దర్శించుకోవడానికి వచ్చిన తుగ్గలి నాగేంద్ర దంపతులకు పూలమాలవేసి శాలువా కప్పిసన్మానం చేశారు.

# కనకదుర్గమ్మ కు భక్తులు బతుకమ్మ బోనాలు సమర్పణ

**మేడిపోయిన చిన్న సత్య దంపతులచే పడిపూజ**





**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 10:** మండల కేంద్రమైన కొయ్యూరు గ్రామంలో వెలిసిన కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహూత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గమ్మ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు భవాని భక్తులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకు బోనాలు సమర్పించారు. అలాగే సమీప ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మేడిపోయిన చిన్న సత్య దంపతులచే పడిపూజ కార్యక్రమాన్ని భవాని మాల ధారణ భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. కోలాటలు, బతుకమ్మ నృత్యాలు, భజన కార్యక్రమాలతో దుర్గమ్మ ఆలయం వద్ద పండుగ వాతావరణం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజు, రాజశేఖర్, గాలి దేవుడు వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14నుండి20వరకు పల్లె పండుగ వారోత్సవాలు

**తుగ్గలి ఏపీఓ హేమ సుందర్.**



**తుగ్గలి అక్టోబర్ 10 అఖండ భూమి న్యూస్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20 వరకు పల్లె పండగ పేరుతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ హేమ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గత ఆగస్టు 23న గ్రామసభలో చేసిన తీర్మాలను ఆధారంగా పల్లె పండుగ కార్యక్రమంలో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పనులునూ ఈ నెల 21 నుండి ప్రారంభించి జనవరి నాటికి పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలియజేశారు


# లక్ష్మీ పురం గ్రామంలో 3 లక్షల తో సామజిక భవనం ప్రారంభం అల్లూరి జిల్లా



దుంబ్రిగుడ. అక్టోబర్ 10. (అఖండ భూమి ):అనంతగిరి పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ సోమెల రూతు అధ్యక్షతన జరిగిన 3 లక్షల రూపాయలతో నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఎంపిపి శెట్టి నీలవేణి ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ సర్పంచ్ సోమెల రూతు గారు పంచాయితీ నిధులు కేటాయించి సామాజిక భవనం నిర్మించడం ప్రజల అవసరాలకు అందుబాటులో భవనం ఉంటుంది.ప్రజల సమస్యలపై సముహముగా కూర్చొని చర్చించడం గ్రామంలో ఎ పని జరిగిన ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం సామాజిక భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంపిపి శెట్టి నీలవేణి మాట్లాడుతూపార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి గ్రామల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సామాజిక భవనం నిర్మించడం ప్రజలకు ఉపాయోగకరముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రిసిపిఎం పార్టీ మండల నాయకులు సోమెల నాగులువైస్ సర్పంచ్ పాంగి.అర్జున్ వార్డు మెంబర్ జన్ని.బుజ్జి గంగరాజు, రాజుపాక వార్డు మెంబర్ జన్ని సుబ్బారావు,చిట్టం.వెంకటరావు పంచాయితీ డి.డి.ఒ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి సచివాలయం సెక్రటరీ బాలకృష్ణ సర్వేయార్ భాస్కర్ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్య భారతి,డి.ఎ గీత కల్పన ,ఎగ్రికల్చర్ దీపిక ,మహీళపోలీస్ సన్యాసమ్మలక్ష్మీపురం గ్రామ పెద్దలు గిరిజన సంఘం నాయకులు నందుల చిన్నగంగులు,సోమెల సుబ్రయ్య, జన్ని.రామన్న,నందుల భీమన్న ,జన్ని అప్పారావు జన్ని.భీమన్న,సోమెల.రాము, బోయిన కుమార్ గ్రామంలో ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మవారి నవరాత్రులలో 8 వ రోజు దుర్గాదేవిగా అవతరించి

**భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు....**



**నర్సీపట్నం, అక్టోబర్-10( అఖండ భూమి ):** నర్సీపట్నంలో ఒకటవ వార్డు నందు ధోబి కాలనీలో ఏర్పాటు జరిపిన కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు అమ్మవారు దుర్గాదేవిగా అవతరించి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ఇక్కడ విగ్రహ ప్రతిష్ట గావించిన అమ్మవారికి ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేయడం వంటివి భక్తి శ్రద్ధలుగా జరుపుతున్నామన్నట్లుగా తెలియజేశారు. అలాగే ఇక్కడి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవ కార్యక్రమాలు అన్నిటిని ఇక్కడ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అలాగే ఈ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు మధ్యాహ్నం భవాని మాల ధారణ చేసిన భవాని భక్తులందరికీ అన్న సంతర్పణ కార్యక్రమం చేయడం జరుగుతున్నట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా ఆదివారం అమ్మవారి నిమజ్జనం కార్యక్రమం ఊరేగింపుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది.

# వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా గాదె మధుసూదన్ రెడ్డి





**బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 10 (అఖండ భూమి) :** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో బాపట్ల జిల్లా వైఎస్ ఆర్పిపి నాయకులు గాదె మధుసూదన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పిట్టలవానిపాలెం గాదె యువసేన నాయకులు దేగల రవి రెడ్డి గోవా తోటి విజయ్ పలువురు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా బతుకమ్మ వేడుక



**సూర్యాపేట, అక్టోబర్ 10,(అఖండ బూమి):** యండ్లపల్లీ గ్రామం లో గురువారం వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే బతుకమ్మ పండుగ ను యండ్లపల్లి లోనీ కంచుకోట బజార్ లో ఘనంగా బతుకమ్మ ఆట పాటలతో,గ్రామ ఆడపడుచులు,యువతులు నిర్వహించారు

# శ్రీ దుర్గాదేవి గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



**సూర్యాపేట, అక్టోబర్ 10,(అఖండ బూమి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 8వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో గురువారము శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గాదేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, నరేంద్ర విద్యాసాగర్ రావు, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్ల పల్లి శివప్రసాద్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, మహంకాళి ఉపేందర్, వాసా కృష్ణ, పాలవరపు శ్రీనివాస్ ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా, అమ్ముతున్న ఐదుగురు నిందితుల అరెస్ట్




**1 కేజీ 100 గ్రాముల గంజాయి, ఒకటి మోటార్ సైకిల్ నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం**

**అక్టోబర్ 10 (అఖండభూమి):** బెల్లంపల్లి అక్టోబర్ 10టఅఖండ భూమిఊ:గురువారం రోజున ఉదయం 10 00 గంటల సమయంలో మాదారం ఎస్ఐ. సౌజన్య సిబ్బంది తో కలిసి పక్కా సమాచారం మేరకు మాదారం శివారులో ఈస్గాం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నిషేధించబడ్డ గంజాయిని విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఆ ప్రదేశంలో మాటువేసి సుమారు ఉదయం 1100 గంటల సమయంలో వారిని పట్టుకున్నారు.

నిందితుల వివరాలు

ఏ 1,షేక్ హసమ్ తాండూర్ నివాసి,


ఏ -2,గొర్లపల్లి సందీప్ కుమార్ తంగలపల్లి నివాసి,


ఏ-3,బండారి శ్యామ్ తాండూర్ నివాసి,

ఏ -4 విజయ్ హల్దార్

ఇస్గాం నివాసి, ఏ-5,రాజ్కుమార్.ఈస్నివాసి,గాం వారి వద్ద నుండి 1100 గ్రాముల గంజాయి విలువ సుమారు 27,500/-, ఉంటుందని, అలాగే ఒక మోటారు సైకిల్, నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.వీరిపై మాదారం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కాకుండా సత్ప్రవర్తన కలిగి బంగారు భవిత కోసం శ్రమించాలని,సంఘవిద్రోహ చర్యల పై,చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలిసు నిఘా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.చట్ట వ్యతిరేఖ పనులు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని,చట్టపరంగా కఠిన చెర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించినారు.

# పార్సీల అంత్యక్రియలు అన్ని మతాల కంటే భిన్నం రతన్ టాటా డెడ్ బాడీని రాబందులకి అప్పగిస్తారా





భారతదేశపు ప్రముఖ వ్యాపారవేత్త, పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా బుధవారం అర్థరాత్రి కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు.రతన్ టాటా వయసు 86 ఏళ్లు. గత కొన్ని రోజులుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత వరం రోజులుగా ఆరోగ్యం విషమించింది. ప్రస్తుతం రతన్ టాటా భౌతికకాయాన్ని కోల్బాలోని ఆయన ఇంటికి తరలించారు. ఆయన భౌతికకాయాన్ని ఈ రోజు (గురువారం) వర్లీ శ్మశానవాటికకు తరలించనున్నారు. అంత్యక్రియలు ఇక్కడే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్సీ ఆచారాల ప్రకారం రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహిస్తారా లేదా అనే దానిపై ఎటువంటి సమాచారం వెల్లడి కాలేదు. అయితే పార్సీల అంత్యక్రియల సంప్రదాయం హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల అంత్యక్రియల సంప్రదాయానికి భిన్నంగా ఉంటుందని మీకు తెలుసా..!పార్సీలు హిందువులలాగా తమ బంధువుల మృతదేహాలను దహనం చేయరు. ముస్లింలు, క్రైస్తవులలాగా శవ పేటికల్లో పెట్టి పాతిపెట్టరు. వీటన్నిటికి భిన్నంగా పార్సీల అంత్యక్రియలు ఉంటాయి. ఈ సంప్రదాయం 3 వేల సంవత్సరాల నాటిది. పార్సీల స్మశానవాటికను దఖ్మా లేదా టవర్ ఆఫ్ సైలెన్స్ అంటారు. టవర్ ఆఫ్ సైలెన్స్ వృత్తాకార బోలు భవనం రూపంలో ఉంటుంది.పార్సీల్లో ఎవరైనా మరణిస్తే.. వారు మరణించిన అనంతరం వారి భౌతిక కాయాన్ని శుద్ధి చేసే ప్రక్రియను నిర్వహిస్తారు. అనంతరం వారి మృతదేహాన్ని 'టవర్ ఆఫ్ సైలెన్స్'లో బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. పార్సీల అంత్యక్రియల ప్రక్రియను దోఖ్మెనాషిని అంటారు. ఇందులో మృత దేహాలను ఆకాశంలో ఖననం చేస్తారు (%ూఎ దీబతీఖుశ్రీం%). అంటే.. మృతదేహాన్ని సూర్యరశ్మికి, మాంసాహార పక్షులకు ఆహారంగా బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. అంటే మరణించిన తర్వాత కూడా జీవితంలో చివరి దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించడమే.. ఈ రకమైన అంత్యక్రియలు నిర్వహించడంలో గల ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. అంతేకాదు పార్సీ తరహాలోనే బౌద్ధ మతానికి చెందిన వారు కూడా ఇలాంటి అంత్యక్రియలను నిర్వహిస్తారు. మృత దేహాన్ని కూడా రాబందులకు అప్పగిస్తారు.

## టాటా పునాది వేశారు

ముంబైలో పార్సీలకు ప్రత్యామ్నాయ అంత్యక్రియల ఏర్పాట్ల కోసం మొదటి ప్రార్థన మందిరానికి 1980లలో ప్రముఖ పారిశ్రామికవేత్త %జీ=ణ% టాటా (జహంగీర్ రతన్జీ దాదాభోయ్ టాటా) పునాది వేశారు. పార్సీల అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేసే ప్రార్థనా మందిరం.దశకంలో %జీ=ణ% టాటా సోదరుడు %దీ=ణ% టాటా మరణించిన తర్వాత%౯జీ=ణ% టాటా ముంబై మున్సిపల్ కమిషనర్ జంషెడ్ కంగాను సంప్రదించిన ఆయన తన సోదరుడి అంత్యక్రియలకు ముంబైలోని ఏ శ్మశానవాటిక మంచిదని అడిగారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కావడంతో పలువురు ప్రముఖులు ఆయన అంత్యక్రియలకు హాజరుకానున్నారు. అప్పట్లో కొన్ని శ్మశాన వాటికలు మూతపడగా.. వాటిల్లో కొన్ని అప్గ్రేడ్ చేశారు. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు దాదర్లోని శ్మశానవాటికను శుభ్రం చేశారు. అయితే సోదరుడి మరణంతో దుఃఖంలో ఉన్న %జీ=ణ% టాటాను ఓదార్చడానికి జంషెడ్ కంగా అక్కడికి వెళ్లినప్పుడు.. ముంబైలోని శ్మశానవాటికలో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని %జీ=ణ% టాటా చెప్పారు.

## వర్లీలో శ్మశాన వాటికకు పునాది ఎలా పడిందంటే?

ముంబైలోని వర్లీలో ఉన్న శ్మశానవాటికలో చాలా స్థలం ఉంది. ఇది పార్సీలకు కూడా సౌకర్యంగా ఉండేది. వర్లీలోనే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాలని జంషాద్ కంగా భావించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాకముందే ఆయన బదిలీ అయ్యారు. అప్పటికీ జంషెడ్ కంగా ఈ మిషన్ను వదిలిపెట్టలేదు. ముంబైలోని ప్రభావవంతమైన పార్సీల సహకారంతో.. వీరి అంత్యక్రియలకు ప్రత్యామ్నాయ పద్ధతిని కోరుతూ 'డిస్పోజ్ ఆఫ్ ది డెడ్ విత్ డిగ్నిటీ' అనే ప్రచారాన్ని ప్రారంభించారు. కావాలని కోరారు.ఏర్పాట్లు చేసే ప్రార్థనా మందిరం.దశకంలో టాటా ముంబై మున్సిపల్ కమిషనర్ జంషెడ్ కంగాను సంప్రదించిన ఆయన తన సోదరుడి అంత్యక్రియలకు ముంబైలోని ఏ శ్మశానవాటిక మంచిదని అడిగారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కావడంతో పలువురు ప్రముఖులు ఆయన అంత్యక్రియలకు హాజరుకానున్నారు. అప్పట్లో కొన్ని శ్మశాన వాటికలు మూతపడగా.. వాటిల్లో కొన్ని అప్గ్రేడ్ చేశారు. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి.



# ది రాజాసాబ్- నైజాం రైట్స్ వారికే

ఈ చిత్రంపై ఏ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్న అంతకు మించి ఉంటుందని అంటున్నారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి వచ్చే ఏడాది రాబోతున్న మూవీ 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్ తో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ 'ది రాజాసాబ్' మూవీ గురించి ఇంటర్వ్యూలలో చాలా కాన్ఫిడెంట్ గా చెబుతున్నారు. ఈ చిత్రంపై ఏ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్న అంతకు మించి ఉంటుందని అంటున్నారు. నిజానికి 'ది రాజాసాబ్' చిత్రంపై చెప్పుకోదగ్గ హైప్ లేదు. గ్లింప్స్ చూశారా? అయితే మేకర్స్ మాత్రం మెల్లగా సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. 'కల్కి 2898ఏడీ' లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత రాబోతున్న సినిమా కావడంతో 'ది రాజాసాబ్' పై ఫ్యాన్స్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న కూడా ప్రభాస్ ఇప్పటి వరకు టచ్ చేయని జోనర్ లో ఈ సినిమాని చేస్తున్నారు. అలాగే సినిమాలో ప్రభాస్ ఫుల్ కామెడీ చేయబోతున్నాడనే ప్రచారం తెరపైకి వచ్చింది. అలాగే ప్రభాస్ పై మంచి డాన్స్ నెంబర్స్ కూడా ఉంటాయని థమన్ చెప్పారు. ఇలా ఈ సినిమాకి పని చేస్తోన్న అందరూ మూవీపై ఏదో ఒక ఇంటరెస్టింగ్ అప్డేట్ చెబుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా నైజాం థియాట్రికల్ రైట్స్ ని ప్రముఖ నిర్మాణ సంస్థ కమ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ మేకర్స్ సొంతం చేసుకుంది. భారీ ధరకి ఈ రైట్స్ ని మైత్రీ వారు సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ సంధ్య 70%వీవీ% లో ది రాజాసాబ్ చిత్రాన్ని లాక్ చేసారంట. మిగిలిన ఏరియాలకి సంబందించి కూడా థియాట్రికల్ రైట్స్ కి ఫుల్ డిమాండ్ ఉందని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఏప్రిల్ 10, 2025న 'ది రాజాసాబ్' మూవీ థియేటర్స్ లోకి రానుంది. ఐదు భాషలలో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కాబోయే ఈ సినిమాపై 400 కోట్ల వరకు థియాట్రికల్ బిజినెస్ జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా చేస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ ఆల్ మోస్ట్ 75 శాతం షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుసస్తోంది. నవంబర్ ఆఖరుకి మూవీ షూటింగ్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. రొమాంటిక్, కామెడీ హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో 'ది రాజాసాబ్' చిత్రం తెరకెక్కుతోంది.

# 'పుష్ప 2' రిలీజ్ డేట్ మారుః..!

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. అక్టోబర్ చివరి వరకు పుష్ప 2 సినిమా షూటింగ్ పూర్తి అవ్వబోతున్నట్లుగా మైత్రి మూవీ మేకర్స్ కి సంబంధించిన మేనేజర్ ఒకరు చెప్పుకొచ్చారు. నవంబర్ నుంచి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను చేయడంతో పాటు, ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అని ఆయన చెప్పుకొచ్చారు. ఆ విషయం పక్కన పెడితే పుష్ప 2 సినిమా షూటింగ్ ముగింపు వేళ సినిమా విడుదల తేదీలో మార్పు అనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఫ్యాన్స్ లో ఉత్సాహం నింపుతున్నాయి. సినిమా విడుదల తేదీ మార్పు అంటే కచ్చితంగా ఫ్యాన్స్ కొన్ని రోజుల తర్వాత అనుకుంటారు. కానీ పుష్ప 2 విషయంలో అలా కాదు. ఒక రోజు ముందుగానే సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మొన్నటి వరకు డిసెంబర్ 6న సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది. కానీ ఒకటి రెండు రోజుల్లో సినిమాను డిసెంబర్ 5న విడుదల చేయబోతున్న అధికారిక ప్రకటన రాబోతుంది. ఇప్పటికే విడుదల అయిన పాటలకు మంచి స్పందన వచ్చింది. కనుక ఇక ముందు రాబోతున్న పాటలు సైతం సినిమా స్థాయిని అమాంతం పెంచడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.పుష్ప 2 సినిమాను ఒక రోజు ముందుగానే విడుదల చేయాలి అనుకోవడానికి కారణం ఏంటి అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటి వరకు మైత్రి మూవీ మేకర్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ పుష్ప 2 విడుదల తేదీ విషయంలో మాత్రం అతి త్వరలోనే క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వెయ్యి కోట్ల మూవీ అంటూ ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమాను చాలా జాగ్రత్తగా దర్శకుడు సుకుమార్ రూపొందించారు. పుష్ప 2 లో అల్లు అర్జున్ కి జోడీగా రష్మిక మందన్న నటించింది. మలయాళ స్టార్ ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెల్సిందే.రెండేళ్ల క్రితం వచ్చిన పుష్ప మొదటి పార్ట్ భారీ విజయాన్ని సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కనుక ఈ సినిమా అంతకు మించి వసూళ్లు సాధిస్తుంది అనే నమ్మకంతో మైత్రి మూవీ మేకర్స్ వారు ఏకంగా రూ.450 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను




రూపొందించడం జరిగింది. సినిమా షూటింగ్ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయినా కచ్చితంగా సినిమా అనుకున్న దాని కంటే బెటర్ గా వచ్చిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటి ఐటెం సాంగ్ లో కనిపించబోతుంది అనే సమాచారం అందుతోంది.

# నిధి అగర్వాల్.. పట్టుచీరలో చందమామలా



సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్‌కి ఫిదా అయ్యారు. Yes, I am their Bangaram' అనే క్యాప్షన్‌తో ఈ ఫోటోను షేర్ చేసిన నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను కట్టిపడేస్తోంది. ఇటీవల షేర్ చేసిన ఫొటోలలో ఆమె సంప్రదాయ చీరలో పట్టు చీర కట్టుకుని, అందమైన ఆభరణాలు ధరించి కనిపిస్తోంది. ఆమె పసుపు రంగు చీరలో, విభిన్నమైన ఆభరణాలతో తన అందాన్ని మరింత హైలైట్ చేయడం జరిగింది. నిధి సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌తో తన అభిమానులను మరోసారి అలరించింది. ఈ ఫోటోల్లో నిధి అగర్వాల్ సంప్రదాయ లుక్‌కి తోడు, ఆమె పెట్టుకున్న గజరాలు, అందమైన నగలు ఆమెను మరింత రాచరికమైన లుక్‌కి చేరువ చేశాయి. సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్‌కి ఫిదా అయ్యారు. Yes, I am their Bangaram అనే క్యాప్షన్‌తో ఈ ఫోటోను షేర్ చేసిన నిధి తన గ్లామర్‌కి ఎలాంటి సరిహద్దు ఉండదని మరోసారి నిరూపించింది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తూ ఉన్న నిధి అగర్వాల్, తన కెరీర్‌లో దూసుకుపోతుంది. ప్రస్తుత తెలుగు సినిమాల్లో మంచి స్థానం సంపాదించుకున్న నిధి, వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఈ చీరలో కనిపించిన ఆమె లుక్‌కి సంబంధించిన ఫోటోలు అభిమానుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ అందుకుంటున్నాయి. నిధి అగర్వాల్ నటనతో పాటు తన ఫ్యాషన్ ఎంపికలతో కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టాలెంట్‌తో పాటు గ్లామర్‌కి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆమెకు ఇంతటి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. ఇక అమ్మడికి అర్జెంటుగా ఒక మంచి సక్సెస్ రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చేస్తున్న సినిమాలలో బిగ్ మూవీగా హరహర వీరమల్లు తెరకెక్కుతోంది. మరి నిధికి ఆ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

# వైట్ సారీలో బుట్టబొమ్మ గుబులు పుట్టించేలా!



డిజైనర్ దుస్తులైనా...సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది.ఫ్యాషన్ వరల్డ్ లో ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు కంటెంట్ ఉంటుంది. సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది. డిజైనర్ దుస్తులైనా...సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా సొగసరి చీరందంలో తళుకులీనింది. ఇదిగో ఇక్కడిలో తెలుపు చీర..రవికలో అగ్గిరాజేస్తుంది. పూజ స్కిన్ టోన్ ని తెలుపు అందం పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేసింది. సాధారణ తెలుపు వర్ణం పలుచని చీరపై పొడి డిజైన్ తో కూడిన బ్లౌజు ఎంపిక చేసుకుంది. సారీ కంటే అమ్మడి స్కిన్ టోన్ సారీని డామినేట్ చేస్తుంది. ఇక అమ్మడు ఎంపిక చేసుకున్నయాక్సరసీస్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెవులకు ఎంపిక చేసుకున్న దిద్దులు మరింత పెద్దవిగా పేస్ ని మ్యాచ్ చేస్తున్నాయి. నుదిటిన తెలుపు రంగు స్టికర్ పెట్టుకుంది. మ్యాకప్ సైతం లైట్ గా వేసుకుంది. పెదాలకు పూసిన లిప్ స్టిక్ ప్రతీది చీరని మ్యాచ్ చేస్తూ అలంకరించుకున్నవే. చీరందంలో అమ్మడు వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ఒక్కో పిక్ లో ఒక్కో ప్రత్యేకతను హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లింప్స్ చూశారా? ఇక పూజా కెరీర సంగతి చూస్తే..టాలీవుడ్ నుంచి ఎంత సాలిడ్ గా వెళ్లిందో? అంతే సాలిడ్ గా అమ్మడు సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న విషయం తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య సరసన ఓ కొత్త సినిమాకి ఇటీవలే సంతకం చేసింది. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. అలాగే కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ పూజ అవకాశం అందుకుంది.

# హీరో హీరోయిన్లు ఆ సినిమాని లైట్ తీసుకున్నారా?

ఇప్పుడు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' మూవీ ఫస్ట్ లుక్ ను కూడా దర్శక నిర్మాతలు తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా సినీ అభిమానులతో పంచుకున్నారు. యువ హీరో నిఖిల్ సిద్దార్థ ఎప్పటికప్పుడు డిఫెరెంట్ స్క్రిప్ట్స్ సెలెక్ట్ చేస్తుకుంటూ, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు.. సొంత మార్కెట్ క్రియేట్ చేసుకోడానికి కష్టపడుతున్నాడు. 'కార్తికేయ 2' సినిమాతో పాన్ ఇండియా దృష్టిని ఆకర్షించిన నిఖిల్.. అప్పటి నుంచి పాన్ ఇండియా అప్పీల్ ఉన్న భారీ కథలతో ముందుకు సాగుతున్నాడు. అయితే నిఖిల్ హీరోగా నటించిన ఓ సినిమా ఇప్పుడు ఉన్నట్టుండి ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయిపోయింది. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేయని మేకర్స్.. తాజాగా ఫస్ట్ లుక్ ని లాంచ్ చేయడమే కాదు, విడుదలను కూడా ప్రకటించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. నిఖిల్ ప్రస్తుతం 'స్వయంభు', 'ది ఇండియా హౌస్' అనే రెండు మల్టీ లాంగ్వేజ్ మూవీస్ చేస్తున్నాడు. అయితే ఆయన హీరోగా "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" అనే టైటిల్ తో ఓ కొత్త సినిమాకి ప్రకటన వచ్చింది. సుధీర్ వర్మ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణి వసంత్, 'మజిలీ' ఫేమ్ దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటి దాకా ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి విషయాలు బయటకు రాలేదు. కానీ ఆదివారం నాడు మేకర్స్ సడెన్ గా ఫస్ట్ లుక్ ని లాంచ్ చేసి, దీపావళికి రిలీజ్ అని అనౌన్స్ చేసారు. దీంతో అసలు నిఖిల్ ఈ సినిమా ఎప్పుడు చేశారు అని అందరూ షాక్ అయ్యారు. గ్లింప్స్ చూశారా? నిజానికి "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" అనేది ఇప్పటికిప్పుడు ఊడిపడిన ప్రాజెక్ట్ కాదు. దాదాపు మూడేళ్ల కిందటి సినిమా. 'స్వామి రారా' 'కేశవ' తర్వాత నిఖిల్ - సిద్దార్థ్ కాంబోలో కమిటైన హ్యాట్రిక్ మూవీ. 2021-22 టైంలో షూటింగ్ చేసారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ, ఈ సినిమా లేట్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ దీపావళికి రాబోతోందని ఫ్యాన్స్ సంతోష పడుతున్నారు. కానీ హీరో హీరోయిన్లు మాత్రం ఎందుకనో ఈ మూవీ పట్ల పెద్దగా ఆసక్తి కనబరచడం లేదనే మాట సినీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం వారిద్దరూ ప్రచారంలో పాల్గొనకపోవడమే అని తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఖుఎ% - సినిమా హిట్టవ్వాలని ఉపవాస దీక్ష చేపట్టిన ఫ్లాప్ హీరోయిన్! ఏదైనా సినిమాకు సంబంధించిన అప్డేట్ వస్తుందంటే, దాంతో సంబంధమున్న ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తమవంతు ప్రమోషన్స్ చేయడం మనం చూస్తుంటాం. ఇప్పుడు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' మూవీ ఫస్ట్ లుక్ ను కూడా దర్శక నిర్మాతలు తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా సినీ అభిమానులతో పంచుకున్నారు. దివ్యాంశ కౌశిక్ సైతం ఫస్ట్ లుక్ ను రీపోస్ట్ చేసింది. కానీ నిఖిల్, రుక్మిణి వసంత్ మాత్రం ఎలాంటి పోస్టులు పెట్టలేదు. దీంతో హీరో హీరోయిన్లు ఈ సినిమాని లైట్ తీసుకుంటున్నారేమో అనే కామెంట్స్ వస్తున్నాయి. నిఖిల్, రుక్మిణి వసంత్ లు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండరు అనుకోడానికి.. రుక్మిణి తాను నటిస్తున్న 'భైరతి రణగల్' మూవీ అప్డేట్ ను ఆదివారం ఎక్స్ లో పోస్ట్ చేసింది. మరోవైపు నిఖిల్ తాజాగా 'కార్తికేయ 2' నేషనల్ ఫిలిం అవార్డుకు సంబంధించిన పోస్టును రీపోస్ట్ చేసారు. కానీ వీళ్ళిద్దరూ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ఫస్ట్ లుక్ ను ఎక్కడా ప్రస్తావించలేదు. మూవీ ప్రమోషన్స్ విషయంలో హీరో హీరోయిన్లు ఇలా వ్యవహరించడంతో అసలేం జరిగిందో అనే చర్చ ఫిలిం సర్కిల్స్ లో మొదలైంది. నిజానికి 'కార్తికేయ 2' తర్వాత వచ్చిన 'స్పై' సినిమా విషయంలోనూ నిఖిల్ ఇలానే వ్యవహరించారు. చాలా రోజులు ప్రమోషన్స్ కు దూరంగా ఉంటూ వచ్చి, రిలీజ్ కు ముందు ఆఖరి నిమిషంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ సినిమా రిజల్ట్ ఏమైందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్సైడ్ ఏం జరిగిందో తెలియదు కానీ, ఇప్పుడు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాని కూడా నిఖిల్ ప్రమోట్ చెయ్యడం లేదు. హీరోయిన్ రుక్మిణి వసంత్ సైతం తన టాలీవుడ్ డెబ్యూ మూవీని ప్రమోట్ చేసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మరి రానున్న రోజుల్లోనైనా హీరో హీరోయిన్లు ఈ సినిమా ప్రచారంలో భాగం అవుతారో లేదో చూడాలి.



# ఎట్టకేలకు టాలీవుడ్ లో అడుగుపెడుతున్న కన్నడ కస్తూరి!



ఇక ఈ బ్యూటీ టాలీవుడ్ డెబ్యూ గురించి చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి.సౌత్ హీరోయిన్ రుక్మిణి వసంత్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ తో యువ హృదయాలను కొల్లగొట్టిన ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది. ఇక ఈ బ్యూటీ టాలీవుడ్ డెబ్యూ గురించి చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఎట్టకేలకు రుక్మిణి తెలుగు ఎంట్రీ ఫిక్స్ అయింది. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టబోతోంది.గ్లింప్స్ చూశారా? నిఖిల్ సిద్దార్థ హీరోగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో". 'స్వామి రారా' 'కేశవ' తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రాబోతున్న హ్యాట్రిక్ మూవీ ఇది. సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకొని రిలీజ్ కు రెడీ అయిపోయింది. దీనికి బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. ఈ సినిమాతోనే రుక్మిణి వసంత్ తెలుగు చిత్ర సీమకు పరిచయం కాబోతోంది. ఆమెతో పాటుగా 'మజిలీ' ఫేమ్ దివ్యాంశ కౌశిక్ మరో కథానాయికగా కనిపించబోతోంది. తాజాగా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' మేకర్స్ ఈ మూవీ టైటిల్ ను అనౌన్స్ చేయడంతో పాటుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను లాంచ్ చేసారు. దీనికి తెలుగు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో రుక్మిణి చాలా అందంగా కనిపించింది. ఆమెను ఎప్పుడెప్పుడు బిగ్ స్క్రీన్ మీద చూద్దామా అనే ఆసక్తిని కలిగించింది. ఈ సినిమా హిట్టయితే కచ్చితంగా అమ్మడికి టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు వస్తాయని సినీ అభిమానులు భావిస్తున్నారు. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమా మూడేళ్ళ క్రితమే షూటింగ్ జరుపుకున్నట్లుగా వార్తలు ఉన్నాయి. దీని ప్రకారం 'సప్త సాగరాలు దాటి' కంటే ముందు, నిఖిల్ సినిమాతోనే రుక్మిణి వసంత్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం కావాల్సింది. కానీ ఎందుకనో అప్పుడెప్పుడో రావాల్సిన ఈ సినిమా ఆలస్యమై, ఇన్నాళ్లకు థియేటర్లలోకి వస్తోంది. మరి ఈ సినిమా రుక్మిణికి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో, ఆమె తెలుగులో ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి. ఇదిలా ఉంటే లండన్‌లోని బ్లూమ్స్‌బరీలోని రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్ లో యాక్టింగ్ కోర్స్ చేసిన రుక్మిణి వసంత్.. థియేటర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించింది. 2019లో 'బీర్బల్ ట్రైలోజి జి కేస్ 1: ఫైండింగ్ వజ్రముని' అనే కన్నడ సినిమాతో తెరంగేట్రం చేసింది. అదే ఏడాది 'అప్ స్టార్ట్స్' అనే హిందీ చిత్రంలో కనిపించింది. ఇక 2023లో రక్షిత్ శెట్టితో కలిసి నటించిన 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇదే క్రమంలో వచ్చిన 'బాణదరియల్లి' చిత్రం ఆకట్టుకుంది. "అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" చిత్రం రాబోయే దీపావళి సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇకపోతే 'సప్త సాగరాలు దాటి' తర్వాత రుక్మిణికి తమిళ్ ఇండస్ట్రీ నుంచి ఆఫర్స్ వచ్చాయి. ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ నటిస్తున్న సినిమాలో హీరోయిన్ గా ఎంపికైంది. అలానే 'ఏస్' మూవీలో విజయ్ సేతుపతితో కలిసి నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటుగా 'బఘీరా', 'భైరతి రణగల్' అనే రెండు కన్నడ చిత్రాల్లో రుక్మిణి వసంత్ నటిస్తోంది.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559